తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం
22 మార్చి, 2026










# 'స్మార్ట్ పక్షు'లే బ్రహ్మాస్త్రాలు!

# నాగార్జున 100వ సినిమా

**టాలీవుడ్** కింగ్ అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 100వ సినిమాను సైలెంట్‌గా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాకు తమిళ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వం వహిస్తుండగా, నాగార్జున స్వయంగా



నిర్మిస్తున్నారు. 'శివ', 'రక్షకుడు' వంటి చిత్రాల్లో కనిపించిన పవర్‌ఫుల్, స్టైలిష్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది.

కథానుసారం ఈ చిత్రంలో నాగార్జున మూడు విభిన్నమైన గెటప్స్‌లో కనిపిస్తారని టాక్. అయితే, ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన 100వ సినిమాకు ఓ స్టార్ డైరెక్టర్‌ను కాకుండా, అనుభవం తక్కువ ఉన్న తమిళ దర్శకుడిని ఎంచుకోవడంపై చాలామంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "నేను గత 40 యేళ్లుగా కొత్త దర్శకులతో పనిచేస్తున్నాను" అని సింపుల్‌గా సమాధానమిచ్చారు" అని కార్తీక్ వివరించారు. గతంలోనూ నాగార్జున మణిరత్నం (గీతాంజలి), ప్రియదర్శన్ వంటి ఇతర భాషల దర్శకులతో పనిచేసి బ్లాక్‌బస్టర్లు అందుకున్న విషయాన్ని గుర్తుచేశారు.

ఇక, ఈ సినిమాలో నాగార్జునకు జోడీగా ముగ్గురు హీరోయిన్లు నటించనున్నట్లు సమాచారం. వారిలో ఒకరు సీనియర్ నటి టబు ఓ కీలక పాత్ర పోషిస్తుండగా, 'నాట్యం' ఫేమ్ సుస్మిత భట్ మరో కథానాయికగా ఎంపికైనట్లు సమాచారం. ఈ తాజా అప్‌డేట్స్‌తో 'కింగ్ 100'పై అభిమానుల్లో ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

తారాతీరం

# మెగాస్టార్ బిజీ బిజీగా...

**మెగాస్టార్** చిరంజీవి ప్రస్తుతం యంగ్ డైరెక్టర్స్‌తో జతకడుతూ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతున్నాడు.

బాబీ కొల్లి, అనిల్ రావిపూడి వంటి వారితో భారీ విజయాలు అందుకున్న ఆయన, ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాను పూర్తి చేస్తున్నాడు.

తాజాగా సుకుమార్ శిష్యుడు శ్రీనివాస్ మాయ చెప్పిన ఒక ఇంటెన్స్ విలేజ్ డ్రామాకు మెగాస్టార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఈ పక్కా పల్లెటూరి మాస్ కథ



చిరంజీవికి బాగా నచ్చిందని.. ఇది రామ్ చరణ్ 'రంగస్థలం' కంటే పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఇప్పటికే బాబీ, శ్రీకాంత్ ఓదెల చిత్రాలతో ఆయన డైరీ 2028 వరకు ఫుల్ అయిపోయింది. చిన్న సర్జరీ తర్వాత విశ్రాంతి తీసుకున్న చిరంజీవి, వచ్చే నెల నుంచి తిరిగి షూటింగ్స్‌తో బిజీ కానున్నాడు.

వరుస ప్రాజెక్టులతో మెగాస్టార్ చూపిస్తున్న ఈ స్పీడ్ చూసి అభిమానులు ఖుషీ అవుతున్నారు. 2027 సంక్రాంతి లేదా సమ్మర్ నాటికి బాబీ సినిమా, ఆ తర్వాత శ్రీకాంత్ ఓదెల మూవీ వరుసగా సందడి చేయనున్నట్లు సమాచారం. ■

ఆదివారం వార్త

22 మార్చి, 2026

## మంచి ముత్యాలు

- ఇతరులకు నీ వాదనలో, నీ నిజాయితీ, నీ చేతలలో, నీ చిత్తశుద్ధిపై విశ్వాసం కలిగేది నీ మరణంతోనే. - ఆల్బర్ట్ కామూ
- లోపాలను బట్టి మానవుణ్ణి నిర్ణయించవద్దు. - స్వామి వివేకానంద

## కదంబం

'సంఘీ'భావం....5
మసకబారుతున్న దర్యాప్తు సంస్థ ప్రతిభ

కవర్ స్టోరీ..6
'స్మార్టు పక్షు'లే బ్రహ్మాస్త్రాలు!

ఈ వారం కవిత్వం.. 11
సముద్రయానం

కథ..20
శ్రీమతికొక కానుక

పండువెన్నెల్లో సీతారామ కల్యాణం.. 27

ఇంకా...
మొగ్గ
పుస్తక సమీక్ష
వాస్తు
వారఫలం
వగైరా.. వగైరా..

# సమాచారం

## జిప్ కోడింగ్ అంటే?

ఒక ప్రాంతాన్ని గుర్తించడానికి జిప్/పిన్ కోడ్‌ను ఉపయోగిస్తాం. ఒక్కో ప్రాంతానికి ఒక్కో జిప్ కోడ్ ఉంటుంది. ఇప్పుడు అదే విధానం డేటింగ్ యాప్‌లో కనిపిస్తోంది. కొన్ని డేటింగ్ యాప్స్ ఈ ఆప్షన్‌ను అందుబాట్లోకి తెచ్చాయి. సైనప్ చేస్తున్నప్పుడు మీ లొకేషన్‌కు ఎన్ని కి.మీ. పరిధిలో మ్యాచ్‌లు కావాలో అడుగుతుంది. ఎంపిక చేసుకున్న పరిధిలోని ప్రొఫైల్స్ చూపిస్తుంది. అంటే– ఒ వ్యక్తి తనకు సమీపంలోనివారే పరిచయం కావాలని కోరుకోవడం అన్నమాట. దీన్నే జిప్ కోడింగ్ అని పిలుస్తున్నారు.

చాలా మంది ప్రేమ కోసం డేటింగ్ యాప్స్‌ను ఆశ్రయిస్తుంటారు. మొదట్లో తమకు సరిపడే మ్యాచ్‌ను ఇష్టాయిష్టాలు, అభిరుచులు, లుక్స్‌ను బట్టే ఎంపిక చేసుకునేవారు. ఇప్పుడు నచ్చిన వ్యక్తి దూరంగా ఉంటే కష్టమంటున్నారు. వారిని కలవడానికి ప్రయాణాలు చేయాలి. ఎక్కువ సమయం కేటాయించాలి. ఇవన్నీ మెంటల్లీ, ఫిజికల్లీ స్ట్రెయిన్ అని ఆలోచిస్తూ తమ గల్లీలోనే నచ్చిన వ్యక్తిని మ్యాచ్ చేసుకుంటున్నారు.

ప్రేమించిన వ్యక్తి దగ్గర్లోనే ఉంటే ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. కలవడం సులభం. సమయం, ఖర్చులు తగ్గుతాయి. దూర ప్రయాణాలు చేయాల్సిన పని ఉండదు. ఒకే ప్రాంతంలో ఉంటారు కనుక సంస్కృతి, భాష, ఆచారాలు భిన్నంగా ఉండవు. తెలియని ప్రదేశంలో ఉన్న వారికంటే తెలిసిన చోట పరిచయాలు కొంత సురక్షితంగా ఉంటాయని భావిస్తున్నారు. అందువల్ల జిప్ కోడింగ్‌ను ఎంచుకుంటున్నారు. జిప్ కోడింగ్‌తో కొన్ని సమస్యలున్నాయి. ప్రేమ విశాలమైనది. కానీ ఈ విధానంలో ఎంచుకున్న ప్రాంతంలోనే ప్రేమను కనిపెట్టాల్సి వస్తుంది. ప్రాంతానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అక్కడి వ్యక్తుల వ్యక్తిత్వం విషయంలో కొంత కాంప్రమైజ్ అవ్వాల్సి వస్తుంది. దీంతో వీరికంటే మంచి వ్యక్తులు దూరంలో ఉన్నా గుర్తించలేక వదులుకోవాల్సి వస్తుంది.

మీ రచనల్ని ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు.
sunmagvaartha@gmail.com

# ఈ ఇళ్లు 'అంతరిక్ష నౌకలు'!

**ఇళ్లు** ఎక్కడైనా చతురస్రాకారంలోనో, దీర్ఘ చతురస్రాకారాంలోనో ఉంటాయి. కానీ నెదర్లాండ్స్‌లోని బొల్వోనిజెన్ ప్రాంతంలో మాత్రం ఇళ్లు గుండ్రగా బంతి ఆకారంలో ఉంటాయి.

ఈ ఇళ్లు మనుషుల ఆవాసాలుగా ఉంటున్నాయి. గోళాకారంలో ఉండే ఈ ఇళ్లు గ్రహాంతరవాసుల ఆవాసాలుగా అనిపిస్తాయి. తక్కువ ఖర్చుతో గృహ నిర్మాణాలు చేపట్టాలన్న ఉద్దేశంతో 1968లో నెదర్లాండ్ ప్రభుత్వం ఈ నిర్మాణాలను చేపట్టింది.

ఈ ఇంటి డిజైన్‌ను ప్రముఖ ఆర్కిటెక్ట్ డ్రిస్ క్రెయిజ్‌క్యాంప్ చేపట్టారు. ఈ డిజైన్ కొత్తగా అనిపించడంతో ప్రభుత్వం కూడా ఈ రకమైన డిజైన్ ఆమోదించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఇల్లు గోళాకారంలో ఉంది కదా! మరి.. లోపల ఎలా ఉంటుందోనన్న సందేహం కలుగవచ్చు. అయితే పైకి గోళాకారంగా కనిపించే ఇళ్లు లోపల మూడంతస్తుల మేడ. 1980లో ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టింది. గోళాకారం నిర్మాణానికి సిమెంట్ వినియోగించడంతో పాటు దృఢంగా ఉండేందుకు ఫైబర్ గ్లాస్‌ను ఉపయోగించారు. ఈ గోళాకారం చుట్టుకొలత ఒక్కోటి 18 అడుగులు ఉంటుంది. కిటికీలు కూడా గుండ్రంగా ఉంటాయి. బెడ్‌రూమ్‌ను కింది అంతస్తులో నిర్మించి, లివింగ్ రూమ్, కిచెన్ పై అంతస్తులో నిర్మించారు. ఈ గ్లోబ్‌హౌస్‌కు మరో విశేషమేమంటే



కావాలనుకున్నప్పుడు ఈ ఇంటిని విడదీసి మరో చోటుకు తీసుకుపోవచ్చు. అంటే కూల్చే పనిలేకుండా తరలించవచ్చు. ఈ ఇంట్లో ఉంటే అంతరిక్ష నౌకలో ఉన్నట్లు ఉంటుందంటున్నారు అందులో నివసించేవారు. ఇంట్లో కూర్చుని ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడం మధురానుభూతి అంటారు. ఇంటి నిర్మాణాలను ఈ విధంగా డిజైన్ చేయడం ముఖ్య ఉద్దేశం ప్రజలను ప్రకృతి వద్దకు తీసుకురావడమేనంటారు ఆర్కిటెక్ట్ క్రెయిజ్‌క్యాంప్. అయితే ఈ నిర్మాణాలు 50 ఇళ్లతో ఆగిపోయాయి. ముందుకు సాగలేదు. కానీ బంతుల్లాంటి ఈ ఇళ్లను సందర్శించే పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది.

# బబుల్ బాత్

**పిల్లలకు** స్నానం చేయించడమంటే అదొక ప్రహసనం. పరుగులు పెట్టడం, దాక్కోవడం, ఏడ్వటం.. ఇలా ఎన్ని చేసి చూపిస్తారో.. "తొందరగా చేయించేస్తా, మనం బయటికి వెళ్దాం, నీకు బొమ్మలు కొనిపెడతా" అంటూ వాళ్లని ఏదో ఒక రకంగా ఊరడించి స్నానానికి తీసుకెళ్లాల్సి ఉంటుంది.

ఇలా వాళ్లకి ఏదో ఒక ఆశ పెట్టి స్నానానికి తీసుకెళ్లడం కన్నా వారే స్నానం చేసేందుకు ఇష్టపడే మార్గం 'బాత్ బబుల్ మేకర్'తో వచ్చేసింది.

ఈ బాత్ బబుల్ మేకర్ నీటి బుడగలను తయారు చేస్తుంది. బుడగలతో ఆడుకోవడమే కాదు బుడగలు ఉన్న బాత్‌టబ్‌లో స్నానం అంటే ఇక పిల్లల సంతోషం అంతా ఇంతా కాదు.

మ్యూజిక్‌తో ఉండి, రంగు రంగుల డిజైన్లతో ఉండే ఈ సాధనాలను బాత్‌రూమ్‌లో గోడలకు తగిలించాలి.



సంగీతం అందిస్తూ, వివిధ రకాల లైట్లతో ఉండే ఈ ఆటోమేటిక్ బబుల్ మేకర్లు పిల్లలను ఇట్టే ఆకర్షిస్తాయి. ఇక పిల్లలు స్నానానికి నో చెప్పే ఛాన్స్ ఉండదు మరి!

## 'సంఘీ' భావం



# మసకబారుతున్న దర్యాప్తు సంస్థ ప్రతిభ

దేశంలోను, రాష్ట్రంలోను నేరాలు, ఆర్థిక కుంభకోణాలను పర్యవేక్షించే ప్రత్యేక సంస్థల ప్రతిభ గత కొంతకాలంగా మసకబారుతోంది. దర్యాప్తులో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), రాష్ట్రంలో సిట్, సిఐడి వంటి సంస్థలు తమ దర్యాప్తును మెరుగు పరచుకోలేకపోతున్నాయని అర్థం అవుతోంది. ఇటీవల వరుస ఘటనలు పరిశీలిస్తే మారుతున్న కాలానికి అనుగుణంగా దర్యాప్తు వేగాన్ని అందుకోలేకపోతున్నాయి. వందల కేసుల్లో దర్యాప్తు దశాబ్దాల తరబడి కొనసాగుతున్నాయి. ఆలస్యంగా వచ్చే తీర్పు బాధితులకు ఏమాత్రం ఉపశమనం ఇవ్వదన్న సందేశం ప్రస్తుతం ప్రత్యేక దర్యాప్తు సంస్థల వ్యవహార శైలిని ఎత్తిచూపుతోంది. తాజా ఘటనలు పరిశీలిస్తే ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో సరైన ఆధారాలను న్యాయస్థానం ముందు సిబిఐ ప్రవేశపెట్టలేకపోయింది. ఈ విషయాన్ని సిబిఐ కోర్టు కొంత తీవ్రంగానే మందలించింది. అంతే కాకుండా దర్యాప్తు అధికారులపై తీరుపై విచారణ చేయాల్సిన అవసరం ఉందని తీవ్రపదజాలాన్ని కూడా ఉపయోగించింది. రాజకీయాల్లో అత్యంత కీలకస్థానాల్లో ఉన్న వ్యక్తులను ఈ కేసులో నిందితులుగా చేరుస్తూ సిబిఐ కేసు దర్యాప్తు చేసింది. చివరకు ఎటూ తేలకుండా ఛార్జిషీటు వేయడంతో అది సిబిఐ కోర్టులో వీగిపోయింది. ఈ కేసు రాజకీయ పార్టీల మనుగడను సైతం తల్లకిందులు చేసింది. చివరకు నిందితులపై మోపిన నేరారోపణలు దర్యాప్తు సంస్థ రుజువు చేయలేకపోయిందని న్యాయస్థానం పేర్కొంది. అయితే ప్రస్తుతం ఈ ఆదేశాలపై సిబిఐ హైకోర్టును ఆశ్రయించింది. ఇక మన రాష్ట్రంలో అయేషా మీరా కేసు కూడా ఇదేవిధంగా కొనసాగింది. దశాబ్దాల తరబడి పోలీసు వ్యవస్థకు చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందాలు పరిశోధన జరిపినా ఇప్పటి వరకు ఏమాత్రం ఫలితం కనిపించలేదు. చివరకు ఆధారాలు లేవు కాబట్టి కేసును ముగించడమే మార్గమని తేల్చాయి. అయేషా మీరాను ఎవరు హత్య చేశారన్న విషయం ఇప్పటివరకు తేలలేదు. సత్యంబాబును బాధ్యుడిని చేసి జైలుకు పంపినా సరైన ఆధారాలు చూపలేకపోయారని అతను నిర్దోషిగా బయటకు వచ్చాడు. ఆ తరువాత సిబిఐ ప్రతిష్ఠాత్మకంగా ఈ కేసు దర్యాప్తును చేపట్టినప్పటికీ ఆశించిన ఫలితాన్ని మాత్రం సాధించలేకపోయింది. ఇక రాజకీయ సంచలనం కలిగించిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు కూడా ఇప్పటికీ మిస్టరీగానే నిలిచింది. హైకోర్టు, సుప్రీంకోర్టు సైతం జోక్యం చేసుకున్నా దర్యాప్తు సంస్థ ముందుకు సాగే అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికే హత్య జరిగి పదేళ్లు అవుతుందటంతో దర్యాప్తుపై నీలినీడలు అలుముకున్నాయి. సిబిఐ చేపట్టిన అనేక కేసులు కొనసాగుతూనే ఉన్నాయి.

ఓబులాపురం గనుల కేసు, మాజీ ముఖ్యమంత్రి జగన్ క్విడ్‌ప్రో కేసు కూడా ఇదే చందాన కొనసాగుతూనే ఉంది. రాజకీయాలకు, వత్తిళ్లకు దూరంగా ఉంటూ దర్యాప్తును కొనసాగించే సత్తా సిబిఐ ఉందని ఒకప్పుడు చెప్పుకునేవారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన కుంభకోణాలు, హత్యల కేసులు కూడా ఇదేవిధంగా సంవత్సరాల పడి కొనసాగుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇక రాష్ట్రస్థాయిలో ఉన్న సిఐడి కూడా అనేక కేసుల్లో సరైన సాక్ష్యాధారాలను న్యాయస్థానం ముందు రుజువుచేయలేకపోయింది. దీనితో దర్యాప్తు సంస్థలపై బాధితులకు, ప్రజలకు నమ్మకాలు సడలుతున్నాయి. విదేశాల్లో డిటెక్టివ్ సంస్థలు చురుగ్గా ఉంటాయి, పోలీసు వ్యవస్థతో సమాంతరంగా అవి దర్యాప్తు సాగిస్తాయి. అనేక సందర్భాల్లో పోలీసుల కంటే ముందుగా దర్యాప్తు నివేదికలు సిద్ధం చేసి నిందితులకు సంబంధించిన పక్కా సమాచారాన్ని న్యాయస్థానాల ముందు ఉంచుతుంటాయి. అయితే మన దేశంలో అలాంటి పరిస్థితులు లేవు. ఇక్కడ ఉన్న కొన్ని డిటెక్టివ్ సంస్థలు కేవలం కుటుంబ, ఆస్తి వ్యవహారాలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడంలో మాత్రమే నిమగ్నమై ఉంటున్నాయి.

తప్పు చేసిన వ్యక్తికి తప్పునిసరిగా శిక్ష పడుతుందన్న నమ్మకం ప్రజల్లో కలిగితే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. సాక్షులు, బాధితులు కూడా ధైర్యంగా దర్యాప్తు సంస్థల ముందుకు వచ్చి కేసులకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడం జరుగుతుంది. దర్యాప్తు సమర్థవంతంగా జరగడం లేదన్న అపనమ్మకం ప్రజల్లో కలిగితే నేరస్తులు శిక్షలు పడకుండా తప్పించుకునే పరిస్థితిలు ఏర్పడుతాయి.

– డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

కవర్ స్టోరీ

# 'స్మార్టు పక్షు'లే బ్రహ్మాస్త్రాలు

డి.జె. మోహన రావు



సూర్యుడు అప్పుడే ఉదయిస్తున్నాడు. పల్లెటూరి పచ్చని పొలాల మీద ఓ చిన్న పక్షి లాంటి యంత్రం రయ్‌మంటూ ఎగురుతోంది. కింద నిలబడ్డ ఓ రైతు చేతిలో ఉన్న ఒక చిన్న రిమోట్‌తో దాన్ని నియంత్రిస్తున్నాడు. ఒకప్పుడు ఆకాశంలో కేవలం పక్షులు, విమానాలు, లేదా అప్పుడప్పుడూ వెళ్లే హెలికాప్టర్లు మాత్రమే కనిపించేవి. ఆకాశం వంక చూడాలంటే అదో ప్రత్యేకమైన ఆసక్తి. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఏ వైపు చూసినా ఓ చిన్న 'రోబో పక్షి' రయ్యిన దూసుకెళ్తూ మన దైనందిన జీవితంలో ఒక భాగమైపోయింది. పెళ్లిళ్లలో వధూవరులను సినిమా హీరో హీరోయిన్లలా చూపించే కెమెరా దగ్గరి నుంచి మొదలుకొని, పొలాల్లో పురుగుమందులు చల్లడం దాకా.. ఎక్కడ చూసినా వీటి సందడే కనిపిస్తోంది. ఇంతకీ ఏమిటీ డ్రోన్?

### డ్రోన్ల పుట్టుపూర్వోత్తరాలు

డ్రోన్ అనగానే ఇది మొన్నటి తరం లేదా ఈ తరం ఇంజనీర్లు కనిపెట్టిన సరికొత్త టెక్నాలజీ అని చాలామంది అనుకుంటారు. మార్కెట్లోకి కొత్తగా వచ్చిన స్మార్ట్ ఫోన్ లాంటిదని పొరబడతారు. కానీ నిజానికి దీని వెనుక వందల ఏళ్ల సుదీర్ఘమైన చరిత్ర దాగి ఉంది. ప్రపంచంలో ఏ అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానమైనా మొదట సైనికుల అవసరాల కోసమే పుడుతుంది, ఆ తర్వాత మెల్లగా రూపం మార్చుకుని సామాన్యుల దరికి చేరుతుంది. ఇంటర్నెట్ అయినా, జీపియస్ అయినా అలా వచ్చినవే. డ్రోన్ల కథ కూడా సరిగ్గా ఇలాగే యుద్ధభూమిలో మొదలైంది. ఒకప్పుడు అంటే పంతొమ్మిదవ శతాబ్దంలో శత్రువుల స్థావరాలను పసిగట్టడానికి వేడి గాలితో నింపిన బెలూన్లను గాల్లోకి వదిలేవారు. ఆ తర్వాత మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో టెక్నాలజీ కాస్త మారింది. సైనికులకు తుపాకీతో గురి చూడటం నేర్పించడానికి అంటే టార్గెట్ ప్రాక్టీస్ కోసం చిన్న చిన్న మానవ రహిత విమానాలను తయారు చేశారు. వాటిని గాల్లోకి వదిలి సైనికులు వాటిని పేల్చేస్తూ ప్రాక్టీస్ చేసేవారు. అవే ప్రపంచపు తొలితరం డ్రోన్లు అని చరిత్రకారులు చెబుతారు.

ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధం నాటికి ఇవి మరింత అభివృద్ధి చెందాయి. శత్రువుల కంట పడకుండా వాళ్ళ ప్రాంతాల్లో ఏముందో ఫోటోలు తీయడానికి మిలిటరీ వాళ్లు వీటిని విరివిగా వాడటం మొదలుపెట్టారు.

### పేరు వెనుక కథ

1935లో బ్రిటన్ తయారు చేసిన డిహెచ్. 82బి క్వీన్ బీ విమానం ఆధునిక డ్రోన్ల చరిత్రలో ఒక గొప్ప మైలురాయి. ఈ విమానం ప్రదర్శనను చూసి ప్రభావితుడైన అమెరికా అడ్మిరల్ విలియం స్టాండ్లీ, తన దేశంలో కూడా ఇలాంటి ప్రాజెక్టును మొదలుపెట్టారు. బ్రిటన్ విమానానికి పెట్టిన ఖీక్వీన్ బీఖీ (ఆడ తేనెటీగ) అనే పేరుకు గౌరవంగా, వీరు తమ విమానాలకు ఖీడ్రోన్ఖీ (మగ తేనెటీగ) అని పేరు పెట్టారు. అలా అప్పటి నుండి 'డ్రోన్' అనే పదం ప్రపంచవ్యాప్తంగా వాడుకలోకి వచ్చింది.

### డ్రోన్లలో రకాలు?

ఒకప్పుడు మన ఆకాశంలో పక్షులు మాత్రమే రకరకాల పరిమాణాల్లో కనిపించేవి. చిన్న పిచ్చుకల నుంచి మొదలుపెట్టి, పావురాలు, గద్దలు, ఆకాశం పైకప్పును తాకేంత ఎత్తులో ఎగిరే రాబందుల వరకు ఎన్నో రకాలు. ఇప్పుడు డ్రోన్ల ప్రపంచం కూడా అచ్చం ఇలాగే తయారైంది. అవసరాన్ని బట్టి, చేసే పనిని బట్టి శాస్త్రవేత్తలు వీటిని రకరకాల సైజుల్లో, ఆకారాల్లో తీర్చిదిద్దారు. మన అరచేతిలో మరీ చెప్పాలంటే మన చొక్కా జేబులో పట్టేంత చిన్న డ్రోన్ల నుంచి మొదలుకొని, ఒక చిన్నపాటి విమానం సైజులో ఉండే భారీ డ్రోన్ల వరకు ఎన్నో రకాలు ఇప్పుడు ఆకాశంలో విహరిస్తున్నాయి. వీటిలో మొదటి రకం నానో డ్రోన్లు. ఇవి అచ్చం ఓ పెద్ద సైజు దోమ లేదా తూనీగ లాగా ఉంటాయి. బరువు కేవలం 250 గ్రాములు కంటే తక్కువే ఉంటాయి. చిన్న పిల్లలు ఆడుకోవడానికి, లేదా ఎవరికీ కంటపడకుండా–

రహస్యంగా ఫొటోలు తీయడానికి, గూఢచర్యానికి వీటిని ఎక్కువగా వాడుతుంటారు. ఇవి గాల్లో ఎగురుతున్నా కింద ఉన్నవారికి కనీసం చప్పుడు కూడా వినిపించదు. ఆ తర్వాత మైక్రో, స్మాల్ డ్రోన్లు వస్తాయి. ఇవి రెండు కిలోల నుంచి పాతిక కిలోల బరువు ఉంటాయి. మనం సాధారణంగా పెళ్లిళ్లలో, సినిమాల షూటింగ్‌లలో చూసేవి ఈ కోవలోకే వస్తాయి. వీటికి మంచి నాణ్యమైన కెమెరాలు అమర్చి ఉంటాయి. ఇక ఈ డ్రోన్ల రకాల్లో మరో అడుగు ముందుకు వేస్తే మనకు కనిపించేవి మీడియం, లార్జ్ డ్రోన్లు. ఇవి గద్దల్లాగా, ఇంకా చెప్పాలంటే చిన్న విమానాల్లాగా ఉంటాయి. వీటి బరువు 150 కిలోల నుంచి ఆ పైన ఎంతైనా ఉండొచ్చు. ఇవి ఊరికే గాలిలో ఎగిరి ఫొటోలు తీయడానికి మాత్రమే కాదు. బరువైన వస్తువులను మోసుకెళ్లడానికి, పది మంది చేసే పనిని ఒక్కటే చేయడానికి పుట్టుకొచ్చిన యంత్రాలు.

### ఫొటో, ఎంటర్టైన్మెంట్ రంగాల్లో..

ఒకప్పుడు ఆకాశం నుంచి భూమిని వీడియో తీయాలంటే హెలికాప్టర్ అద్దెకు తీసుకోవాల్సి వచ్చేది. దానికి లక్షల్లో ఖర్చు అయ్యేది. కానీ డ్రోన్ల రాకతో ఆ ఖర్చు వందల్లోకి పడిపోయింది. పెళ్లిళ్లు, పుట్టిన రోజులు, ఊరి జాతరలు, రాజకీయ నాయకుల సభలు.. ఇలా జనం ఎక్కడ గుమికూడినా అక్కడ పైనుంచి అణువణువూ రికార్డ్ చేయడానికి డ్రోన్ కెమెరాలు సిద్ధంగా ఉంటున్నాయి. సినిమా రంగంలో అయితే డ్రోన్లు ఒక పెద్ద సంచలనమే సృష్టించాయి.

### మెడికల్ డ్రోన్స్

రక్తం, అత్యవసర మందులు, టీకాలు లాంటి వాటిని ఒక చోట నుంచి మరో చోటికి వేగంగా చేర్చడంలో ఇప్పుడు డ్రోన్లను విరివిగా ఉపయోగిస్తున్నారు. ట్రాఫిక్ జామ్‌లతో నిండిపోయే మన నగరాల్లో ఒక ఆసుపత్రి నుంచి మరో ఆసుపత్రికి గుండె, కిడ్నీ లాంటి అవయవాలను తరలించడం చాలా సవాలుతో కూడుకున్న పని. దీనికోసం రోడ్లన్నీ ఖాళీ చేసి 'గ్రీన్ కారిడార్' ఏర్పాటు చేస్తుంటారు. కానీ ఈ మెడికల్ డ్రోన్ల సాయంతో ఆకాశంలోనే ఒక గ్రీన్ కారిడార్ సృష్టించి, ట్రాఫిక్ తో ఏమాత్రం సంబంధం లేకుండా అత్యంత వేగంగా అవయవాలను అవసరమైన చోటికి చేర్చే ప్రయోగాలు విజయవంతం అయ్యాయి.

### 'కిసాన్ డ్రోన్స్'

భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. కానీ నేటి రోజుల్లో వ్యవసాయం అనగానే ఎవరికైనా గుర్తొచ్చేది.. ఎడతెగని కష్టం, పెట్టుబడికి మించిన నష్టం. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండి, ఇంటిల్లిపాదీ పొలం పనుల్లో సాయం చేసేవారు. కానీ ఇప్పుడు పల్లెల్లో యువత అంతా చదువులు, ఉద్యోగాల కోసం పట్నాలకు వెళ్లిపోవడంతో, వయసు పైబడిన రైతన్నలు పొలాల్లో ఒంటరి పోరాటం చేస్తున్నారు. విత్తనం నాటే దగ్గరి నుంచి పంట కోసే వరకు కూలీల కొరత వ్యవసాయాన్ని ఒక పెద్ద సవాలుగా మార్చేసింది. వాన దేవుడు కరుణించినా, సరైన



సమయానికి పనులు చేసే చేతులు లేక రైతులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. సరిగ్గా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనే ఆకాశం నుంచి అపర భగీరథుడిలా దిగివచ్చింది 'కిసాన్ డ్రోన్'. డ్రోన్ రాకతో వ్యవసాయంలో మరో సరికొత్త విప్లవం మొదలైంది. వ్యవసాయంలో అత్యంత కష్టమైన, అలాగే ప్రమాదకరమైన పని ఏదైనా ఉందంటే అది పురుగుల మందులు చల్లడమే. ఒక మనిషి రెండు రోజులు చేసే పనిని, ఒక డ్రోన్ కేవలం ఇరవై నిమిషాల్లో పూర్తి చేసేస్తుంది. కేవలం మందు కొట్టడానికే కాదు, ఈ డ్రోన్లకు ఉండే ప్రత్యేకమైన మల్టీస్పెక్ట్రల్ కెమెరాలు ఒక వ్యవసాయ శాస్త్రవేత్తలాగా పనిచేస్తాయి.

### రక్షణ రంగంలో డ్రోన్ల పాత్ర

ఈ సైనిక డ్రోన్లలో ఉండే కెమెరాలు సాధారణమైనవి కావు. వాటిలో 'థర్మల్ ఇమేజింగ్' అనే అద్భుతమైన టెక్నాలజీ ఉంటుంది. అంటే కటిక చీకటిలో దట్టమైన చెట్ల పొదల మధ్య ఎవరైనా మనిషి నక్కి ఉన్నా, ఆ మనిషి శరీరంలోని వేడిని బట్టి ఈ కెమెరా ఇట్టే పసిగట్టేస్తుంది. కంట్రోల్ రూమ్‌లో ఉన్న స్క్రీన్ మీద శత్రువు ఆకారం ఎర్రగా మెరుస్తూ స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో ఉగ్రవాదులు ఎక్కడ నక్కి ఉన్నారో కచ్చితమైన సమాచారం తెలుసుకుని, మన సైనికులు ప్రాణనష్టం లేకుండా వారిని మట్టుబెట్టగలుగుతున్నారు.

### ఎటాక్ డ్రోన్లు.. నిఘా డ్రోన్లు

సాధారణంగా మిలిటరీలో రెండు రకాల డ్రోన్లను ఎక్కువగా వాడుతుంటారు. అందులో మొదటిది నిఘా డ్రోన్లు; రెండవ రకం: ఎటాక్ డ్రోన్లు. భూకంపాలు వచ్చినప్పుడు కూలిపోయిన భవనాల శిథిలాల కింద ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో వెతకడం చాలా కష్టమైన పని. కంకర రాళ్లు, ఇనుప రాడ్ల మధ్య మనుషులు దూరి వెళ్లలేరు. కానీ ఒక చిన్న పక్షి సైజులో ఉండే మైక్రో డ్రోన్ ఆ శిథిలాల సందుల్లో నుంచి లోపలికి దూరిపోతుంది. అందులో ఉన్న థర్మల్ కెమెరాలు చీకట్లో ఉన్న బాధితుల శరీర ఉష్ణోగ్రతను పసిగట్టి కచ్చితమైన లొకేషన్‌ను బయట ఉన్న అధికారులకు చేరవేస్తాయి. దాంతో సరిగ్గా అదే చోట తవ్వి వారిని సజీవంగా బయటకు తీసుకురాగలుగుతారు.

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు

డ్రోన్‌ను ఎక్కడ పడితే అక్కడ, జనం రద్దీగా ఉండే బజార్లలో, జాతరల్లో వాళ్ల తలలకు అతి దగ్గరగా ఎగరేయడం చాలా ప్రమాదకరం. చుట్టుపక్కల ఎలాంటి కరెంటు తీగలు, ఎత్తైన చెట్లు లేని విశాలమైన మైదానాల్లో మాత్రమే ఎగరేయడం మంచిది. డ్రోన్ గాల్లోకి పంపిన తర్వాత, అది ఎప్పుడూ మన కంటికి కనిపించే దూరంలోనే ఉండేలా చూసుకోవాలి. ఎక్కడికో కంటికి కనిపించనంత దూరం పంపించేసి, కేవలం రిమోట్‌లోని స్క్రీన్ మీద చూస్తూ నడపడం వల్ల ఒక్కోసారి సిగ్నల్ కట్ అయిపోయి డ్రోన్ శాశ్వతంగా మిస్ అయిపోయే అవకాశాలు ఎక్కువ. అన్నింటికంటే ముఖ్యమైనది ఇతరుల వ్యక్తిగత గోప్యతను గౌరవించడం. మన డ్రోన్‌కు కెమెరా ఉంది కదా అని, దాన్ని పక్కింటి వాళ్ల దాబాల మీదకో, ఇతరుల ఇళ్ల కిటికీల దగ్గరికో పంపి వీడియోలు తీయడం చట్టరీత్యా నేరం. ఇది ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించడమే అవుతుంది. ఒకవేళ ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తే జైలుపాలు కావాల్సి వస్తుంది. కాబట్టి ఆకాశంలో విహరించడం మన హక్కే అయినా, నేల మీద ఉన్న వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రోన్ పైలట్ ఎప్పుడూ తన బాధ్యతను మరిచిపోకూడదు.

**డ్రోన్ల రిజిస్ట్రేషన్:** డ్రోన్ల వినియోగం పెరగడంతో భారత ప్రభుత్వం 2021లో డ్రోన్ నిబంధనలను చాలా సులభతరం చేసింది. దీని కోసం డిజిటల్ స్కై అనే ఒక ప్రత్యేకమైన వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. సామాన్యుల నుంచి కంపెనీల దాకా ఎవరైనా సరే ఒకే వేదిక మీద తమ డ్రోన్ పనులు

మీ దగ్గర ఉన్నది పావుకిలో (250 గ్రాములు) కంటే తక్కువ బరువున్న నానో డ్రోన్ అయితే, దాన్ని కేవలం మీ వ్యక్తిగత అవసరాల కోసం (హాబీ కోసం) వాడుకుంటుంటే మీకు ఎలాంటి లైసెన్స్ అవసరం లేదు, రిజిస్ట్రేషన్ కూడా చేసుకోనక్కర్లేదు. పిల్లలు ఆడుకునే డ్రోన్లు అన్నీ దాదాపు ఈ కోవలోకే వస్తాయి. కానీ మీ డ్రోన్ పావుకిలో కంటే ఎక్కువ బరువు ఉంటే, అంటే మైక్రో, స్మాల్ లేదా అంతకంటే పెద్ద డ్రోన్ అయితే కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. సినిమా షూటింగులకు, పెళ్లిళ్లకు, వ్యవసాయానికి వాడే డ్రోన్లన్నీ ఇందులోకే వస్తాయి. మన బైక్‌కు రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉన్నట్లుగానే, ఈ డ్రోన్లకు కూడా డిజిటల్ స్కై వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఒక యునిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ పొందాలి. ఆ నంబర్‌ను డ్రోన్ మీద స్పష్టంగా కనిపించేలా వేయాలి. ఎప్పుడైనా డ్రోన్ కింద పడినా, ప్రమాదం జరిగినా అది ఎవరి డ్రోన్ అనేది ఈ నంబర్ ద్వారానే పోలీసులు గుర్తుపడతారు.

కమర్షియల్ పనుల కోసం అంటే డబ్బులు సంపాదించడం కోసం ఏ డ్రోన్ ఎగరేయాలన్నా పైలట్‌కు కచ్చితంగా శిక్షణ ఉండాలి. దీనికోసం ప్రభుత్వం గుర్తింపు పొందిన డ్రోన్ ట్రైనింగ్ స్కూళ్లలో చేరి శిక్షణ తీసుకోవాలి.

**ఎక్కడ ఎగరేయకూడదు?:** మనం రోడ్డు మీద వెళ్తున్నప్పుడు కొన్ని చోట్ల నో పార్కింగ్ బోర్డులు, వన్‌వే బోర్డులు ఉంటాయి కదా. అలాగే ఆకాశంలో కూడా కొన్ని ప్రాంతాల్లో విమానాలు, డ్రోన్లు వెళ్లకూడదనే కఠినమైన రూల్స్ ఉంటాయి. వాటినే నో ఫ్లై జోన్స్ లేదా ఆకాశంలో నిషేధిత ప్రాంతాలు అంటారు. దేశ భద్రత దృష్ట్యా ప్రతి దేశం తమ ఆకాశాన్ని డ్రోన్ల వినియోగం కోసం మూడు రంగుల జోన్లుగా విభజించింది. అవి గ్రీన్, ఎల్లో, రెడ్ జోన్లు. ప్రభుత్వానికి సంబంధించిన 'డిజిటల్ స్కై' మొబైల్ యాప్‌లో మ్యాప్ ఓపెన్ చేసి చూస్తే మన ఊరు ఏ జోన్‌లో ఉందో ఇట్టే తెలిసిపోతుంది. మ్యాప్‌లో పచ్చ రంగులో ఉన్న ప్రాంతమంతా సురక్షితమైనదే. ఇక్కడ భూమి నుంచి 400 అడుగుల ఎత్తు (సుమారు 40 అంతస్తుల భవనం ఎత్తు) వరకు మీ డ్రోన్‌ను స్వేచ్ఛగా ఎగరేసుకోవచ్చు. దీనికోసం మీరు ప్రత్యేకంగా ఎవరి పర్మిషన్ అడగాల్సిన పనిలేదు. కానీ అంతకు మించి పైకి పంపకూడదు, ఎందుకంటే ఆ పైనుంచి నిజమైన విమానాలు, హెలికాప్టర్లు వెళ్తుంటాయి.



ఇక రెండవది 'ఎల్లో జోన్'. ఇది కాస్త నియంత్రణలో ఉండే ఆకాశం. సాధారణంగా విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాలను (సుమారు 8 నుంచి 12 కిలోమీటర్ల పరిధిలో) ఈ ఎల్లో జోన్‌గా ప్రకటిస్తారు. ఇక్కడ విమానాలు ల్యాండ్ అవ్వడం, టేకాఫ్ అవ్వడం జరుగుతుంటుంది. ఇలాంటి చోట డ్రోన్ ఎగరేస్తే అది వెళ్లి విమానం ఇంజిన్‌లో చిక్కుకునే ప్రమాదం ఉంది. అందుకే ఎల్లో జోన్‌లో డ్రోన్ ఎగరేయాలంటే కచ్చితంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి. ఇక మూడవది, అత్యంత ప్రమాదకరమైనది రెడ్ జోన్. మ్యాప్‌లో ఎర్రగా కనిపించే ఈ ప్రాంతంలో డ్రోన్ ఎగరేయడం కచ్చితంగా నిషేధం. మిలిటరీ బేస్‌లు, ప్రధానమంత్రి లేదా రాష్ట్రపతి నివాసాలు, అణు విద్యుత్ కేంద్రాలు, అంతర్జాతీయ సరిహద్దుల చుట్టుపక్కల ప్రాంతాలన్నీ ఈ రెడ్ జోన్ కిందకే వస్తాయి. దేశ రహస్యాలను, భద్రతను కాపాడే ప్రాంతాలు కాబట్టి పక్షిలాంటి డ్రోన్ కూడా అక్కడికి వెళ్లడానికి వీల్లేదు.

ఒకవైపు డ్రోన్లతో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, మరోవైపు ఇవి నిరుద్యోగ యువతకు ఒక ఆశాకిరణంలా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు విమానం నడపాలంటే కోట్లాది

రూపాయలు ఖర్చు చేసి, ఎన్నో ఏళ్ల పాటు కఠిన శిక్షణ తీసుకుంటే కానీ పైలట్ కాలేని పరిస్థితి. కానీ ఇప్పుడు పదివ తరగతి లేదా ఇంటర్మీడియట్ పాస్ అయిన ఏ యువకుడైనా, యువతి అయినా సరే.. కేవలం కొన్ని వారాల పాటు శిక్షణ తీసుకుని సగర్వంగా ఒక 'డ్రోన్ పైలట్' అయిపోవచ్చు. రాబోయే పదేళ్లలో భారతదేశంలో అత్యధిక ఉద్యోగ అవకాశాలు సృష్టించే రంగాల్లో డ్రోన్ సెక్టార్ ముందు వరసలో ఉంటుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే డ్రోన్లు కేవలం పెళ్లిళ్లలో వీడియోలు తీయడానికి మాత్రమే పరిమితం కాలేదు. వ్యవసాయం, మైనింగ్, రియల్ ఎస్టేట్, వాతావరణ శాఖ, విద్యుత్ శాఖ.. ఇలా ఒకటేమిటి, సమస్త రంగాల్లో డ్రోన్ల అవసరం అత్యవసరంగా మారిపోయింది. ఉదాహరణకు, వందల కిలోమీటర్ల మేర ఉండే హైటెన్షన్ కరెంటు తీగలు ఎక్కడ తెగిపోయాయో చూడటానికి విద్యుత్ శాఖ సిబ్బంది నడుచుకుంటూ వెళ్లలేరు కదా! డ్రోన్ పైలట్ అయితే కంట్రోల్ రూమ్‌లో కూర్చుని డ్రోన్ కెమెరా ద్వారా క్షణాల్లో ఫాల్ట్ ఎక్కడుందో కనిపెట్టేస్తాడు. అలాగే కొత్తగా వేసే జాతీయ రహదారుల సర్వేల కోసం ప్రభుత్వానికి డ్రోన్ పైలట్లు వేల సంఖ్యలో కావాలి.



ఇప్పటికే మన దేశంలో ఎన్నో స్టార్టప్ కంపెనీలు డ్రోన్ల తయారీలోనూ, వాటికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలోనూ బిజీగా ఉన్నాయి. మన గ్రామీణ మహిళలు సైతం ఇప్పుడు ఈ రంగంలోకి అడుగుపెడుతుండటం ఎంతో గర్వకారణం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నమో డ్రోన్ దీదీ' లాంటి పథకాల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యవసాయ డ్రోన్లను పంపిణీ చేస్తూ, వారికి పైలట్లుగా శిక్షణ ఇస్తున్నారు. ఆ మహిళలు తమ గ్రామాల్లో పురుగుల మందులు పిచికారీ చేసే కాంట్రాక్టులు తీసుకుంటూ రోజుకు వేలాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఇంజనీరింగ్ చదివిన యువతకు, డ్రోన్ల డిజైనింగ్, డేటా అనాలిసిస్ (డ్రోన్ ఇచ్చిన డేటాను విశ్లేషించడం) లాంటి విభాగాల్లో అత్యుత్తమ ప్యాకేజీలతో కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇది కేవలం పల్లెలు, పట్నాలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వస్తున్న సరికొత్త కెరీర్. ఎవరైతే మారుతున్న కాలాన్ని ముందుగా పసిగట్టి, ఈ డ్రోన్ టెక్నాలజీని నేర్చుకుంటారో వారి భవిష్యత్తు అక్షరాలా ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



## వ్యక్తిగత గోప్యతకు ముప్పు..
## డ్రోన్లతో పొంచి ఉన్న ప్రమాదాలు

ప్రపంచంలో ఏ సాంకేతిక పరిజ్ఞానమైనా ఒక నాణెం లాంటిది. దానికి రెండు ముఖాలు ఉంటాయి. ఒకటి మన జీవితాలను సులభతరం చేసే సృజనాత్మక వైపు అయితే, మరొకటి మన వినాశనానికి దారితీసే విధ్వంసక వైపు. డ్రోన్ల విషయంలో కూడా ఈ సూత్రం కచ్చితంగా వర్తిస్తుంది. డ్రోన్లు ఎన్నో అద్భుతాలు చేస్తున్నాయి సరే, కానీ వీటితో మనకు పొంచి ఉన్న అతి పెద్ద ముప్పు.. మన 'వ్యక్తిగత గోప్యత' గాల్లో కలిసిపోవడం. ఒక ఆదివారం సాయంత్రం మనం అపార్ట్‌మెంట్ బాల్కనీలోనో లేదా ఇంటి ఆరుబయటో ప్రశాంతంగా కుటుంబంతో గడుపుతున్నారని ఊహించుకోండి. అకస్మాత్తుగా ఓ చిన్న డ్రోన్ మన ఇంటి ముందుకొచ్చి గాల్లో స్థిరంగా నిలబడి మిమ్మల్నే చూస్తోంటే ఎలా ఉంటుంది? ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిలోమీటర్ల దూరం నుంచి మిమ్మల్ని, మీ ఇంట్లోని మహిళలను అత్యంత స్పష్టంగా వీడియో తీస్తుంటే.. ఆ ఊహే ఎంత భయానకంగా ఉందో కదా!

సరిగ్గా ఇప్పుడు మన సమాజంలో ఇదే జరుగుతోంది. వందల మీటర్ల ఎత్తు నుంచి కూడా కింద ఉన్న మనిషి ముఖాన్ని స్పష్టంగా జూమ్ చేసి చూడగలిగే హైరెజల్యూషన్ కెమెరాలు ఇప్పుడు అతి తక్కువ ధరకే మార్కెట్లో దొరుకుతున్నాయి. ఆకతాయిలు ఈ డ్రోన్లను కొనుగోలు చేసి పక్కింటి వాళ్ల మీద, అపార్ట్‌మెంట్ల మీద నిఘా పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఇది మనిషి స్వేచ్ఛగా బతికే హక్కును కాలరాయడమే. మన

కంటికి కనిపించకుండా మనల్ని నిరంతరం ఎవరో గమనిస్తున్నారన్న భావన ప్రజల్లో తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. కేవలం ఇతరుల ప్రైవసీకి భంగం కలిగించడమే కాదు, నేరస్థుల చేతిలో డ్రోన్లు అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలుగా మారుతున్నాయి. ఒకప్పుడు దొంగలు పగటి పూట రెక్కీ నిర్వహించి రాత్రి పూట తాళం వేసిన ఇళ్లను దోచుకునేవారు. కానీ ఇప్పుడు వాళ్లు ఇంటి ముందుకొచ్చి అనుమానాస్పదంగా తిరగాల్సిన పనే లేదు. ఓ చిన్న డ్రోన్‌ను గాల్లోకి వదిలి, ఏ ఇంట్లో మనుషులు లేరు? ఏ ఇంటికి ఎన్ని దారులున్నాయి? అనే పక్కా స్కెచ్‌ను ఎక్కడో కూర్చుని వేసేస్తున్నారు.



ఇక ఉగ్రవాదులు, స్మగ్లర్ల విషయానికొస్తే ఇది మరీ దారుణం. డ్రగ్స్, ఆయుధాలు సరఫరా చేయడానికి స్మగ్లర్లు ఈ డ్రోన్లను విరివిగా వాడుతున్నారు. రాత్రికి రాత్రే కిలోలకొద్దీ మత్తుపదార్థాలను డ్రోన్ల ద్వారా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సునాయాసంగా చేరవేస్తున్నారు. వీటిని అడ్డుకోవడానికి పోలీసులు, భద్రతా దళాలు 'యాంటీ డ్రోన్ సిస్టమ్స్' అంటే శత్రు డ్రోన్ల సిగ్నల్ కట్ చేసి వాటిని నేలకూల్చే సాంకేతికత వాడుతున్నప్పటికీ, ఆకాశంలో ఏ మూల నుంచి ఏ ముప్పు ముంచుకొస్తుందో పసిగట్టడం ఒక సవాలుగానే మారింది. సాంకేతికత ఎప్పుడూ చెడ్డది కాదు, దాన్ని వాడే మనిషి బుద్ధి వక్రించినప్పుడే అది సమాజానికి శాపంగా మారుతుందని ఈ డ్రోన్ల దుర్వినియోగం మనకు స్పష్టం చేస్తోంది.

## మన భవిష్యత్తును మార్చేయనున్న డ్రోన్ యుగం

చరిత్ర పుటలను తిరగేస్తే.. చక్రం ఆవిష్కరణ మనిషి ప్రయాణాన్ని మార్చేసింది, ఇంటర్నెట్ మనిషి ఆలోచనను మార్చేసింది. ఇప్పుడు ఈ డ్రోన్ ఆవిష్కరణ మనిషి ఆకాశాన్ని చూసే కోణాన్ని పూర్తిగా మార్చేస్తోంది. మనం కేవలం ఒక పరివర్తన దశలో ఉన్నాం. ఇప్పుడు మనం చూస్తున్న ఈ డ్రోన్లు కేవలం ఒక ఆరంభం మాత్రమే. మరో పదిహేను, ఇరవై ఏళ్లలో మన నగరాల రూపురేఖలు ఊహకందని విధంగా మారబోతున్నాయి. రోడ్ల మీద ట్రాఫిక్‌తో విసిగిపోయిన మనిషి, త్వరలోనే గాల్లో ఎగిరే కార్లలో (ప్యాసింజర్ డ్రోన్లు / ఫ్లయింగ్ టాక్సీలు) ఆఫీసులకు వెళ్లే రోజులు రాబోతున్నాయి. ఇప్పటికే దుబాయ్, చైనా లాంటి దేశాల్లో విమానం లాంటి పైలట్ లేని డ్రోన్లలో మనుషులను ఎక్కించి ఒక చోట నుంచి మరో చోటికి సురక్షితంగా చేర్చే ప్రయోగాలు విజయవంతంగా పూర్తయ్యాయి. అంటే భవిష్యత్తులో మనం ఒక యాప్ ఓపెన్ చేసి బుక్ చేయగానే ఒక డ్రోన్ టాక్సీ మన ఇంటి డాబా మీదకు వచ్చి వాలుతుంది. మనం అందులో కూర్చోగానే అది దానంతట అదే మనల్ని తీసుకెళ్లి గమ్యస్థానంలో దించేస్తుంది.

ఒకప్పుడు మనం పక్షులను చూసి ఎంత సహజంగా ఫీలయ్యేవాళ్లమో, రాబోయే తరాలు తమ తలకాయల మీదుగా రయ్‌మంటూ దూసుకెళ్లే డ్రోన్లను చూసి అంతే సహజంగా ఫీలవుతారు. మనం ఊహించినా, ఊహించకపోయినా 'డ్రోన్ యుగం' వచ్చేసింది. ఇది మన భయాలను, సందేహాలను దాటుకుని మన దైనందిన జీవితాల్లో ఒక విడదీయరాని భాగంగా మారిపోతోంది. మన చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఎలాగైతే ఒక నిత్యావసరంగా మారిపోయిందో, ప్రతి ఊరిలోనూ, ప్రతి వ్యాపారంలోనూ డ్రోన్ అనేది ఒక తప్పనిసరి సాధనంగా మారబోతోంది. అయితే ఎంత ఎత్తుకు ఎగిరినా భూమి గురుత్వాకర్షణ శక్తిని ఎలాగైతే మర్చిపోకూడదో, టెక్నాలజీ ఎంత పెరిగినా మనిషి తన నైతికతను, తోటి వారి భద్రతను విస్మరించకూడదు. సరైన ప్రభుత్వ నియంత్రణ, సామాన్యుల్లో పూర్తి స్థాయి అవగాహన, బాధ్యతాయుతమైన వినియోగం ఉంటే ఈ డ్రోన్లు మన సమాజాన్ని మరింత ప్రగతిపథంలో నడిపిస్తాయి. మనిషి తన మేధస్సుకు రెక్కలు తొడిగి ఆవిష్కరించిన ఈ అద్భుత యంత్రం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతూ, ప్రాణాపాయంలో ఉన్నవారిని కాపాడుతూ, యువతకు ఉపాధి కల్పిస్తూ రేపటి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలవనుంది. ఇక మన ప్రయాణానికి నేల మీద అడ్డంకులు లేవు.

## మన పురోగతికి ఆకాశమే హద్దు

“తన మేధస్సుకు రెక్కలు తొడిగి.. మనిషి అనంతమైన ఆకాశాన్ని శాసించాడు! కానీ ఆ గెలుపు కింద ఉన్నవారికి వెలుగునివ్వాలే తప్ప, భయపెట్టే నీడ కాకూడదు. అత్యాధునిక డ్రోన్ యుగం మన కళ్లెదుట సవాల్‌గా నిలిచింది.

ఇప్పుడు మన ముందున్న ఏకైక ప్రశ్న... ఈ సాంకేతిక రెక్కలను నవ సమాజ నిర్మాణానికి వాడతామా? లేక అనుమానాలకు, ఆధిపత్యానికి ఆయుధంగా మారుస్తామా? ఆకాశానికి హద్దులు లేవు... ఆ ఆకాశాన్ని ఏలే మన మానవత్వానికి కూడా హద్దులు ఉండకూడదు!”

# సముద్రయానం

గండాల సుడిగుండాలతో
చక్ర భ్రమణం చేసిన
చక్రవర్తి వాడు
తుఫాను దెబ్బల తాకిడికి
తట్టుకుని పులిపంజా విసిరినట్లు
వలవిసిరి
సిరిసంపదలు సృష్టిస్తున్న
మొనగాడు వాడు

సముద్రం వాడి ప్రాణ నేస్తం
ఉదయకిరణాలతో పోటీపడుతూ
పడవ పల్లకిలో
ప్రయాణం చేస్తున్న
వాస్కోడాగామా వాడు
ఆటుపోట్లతో
కాటు వేస్తున్న
సముద్రంతో
రోజు కుస్తీ పడుతూ
చతురత గలిగిన
వేటగాడు వాడు
నిర్జన ద్వీపంలో చిక్కుకున్నా
తన మనోధైర్యంతో
సాహసాన్ని ప్రదర్శిస్తూ
తనని తాను రక్షించుకునే
సాహస వీరుడు
రాబిన్సన్ క్రూసో కూడా వాడే
నేటి యువతరానికి
వెలుగు బాట చూపు
దారి దీపమన్నది
నిజమన్నది నిజమే కదా...

– డా॥ కొరుప్రోలు హరనాథ్

# శీతాకాల ప్రేమ

వెచ్చని ప్రేమతో
నా జీవిత క్షణాలను
నింపుతుంటావు నీవు!
గాలులు భోరుమని అరుస్తూ
వీస్తున్నాయి;
తిమింగలాల వీపులను పోలిన
ఘనహిమ శకలాలు దారుల్లో
తేలుతున్నాయి;
ఆకులన్నింటినీ రాల్చేసి
దిగంబరమైన చెట్లు
తుషార వస్త్రాలను ధరించాయి!

మరి.. ఈ శీతాకాలంలో నా కోరిక
ఉన్నితో చేసిన శీతల
రక్షణకవచాల్నా? కాదు..
పొయ్యికి దగ్గరగా ఉన్న చోటునా?
కాదు..

పాత్ర నిండా నింపిన వేడి చాకొలెట్
పానీయానా? కాదు..
నా ప్రగాఢమైన కోరికంతా కేవలం
నీ ఒక్క చిరునవ్వు
వెచ్చదనం కోసమే సుమా!

– ఆంగ్లమూలం: రిచర్డ్ స్టాప్స్
తెలుగు అనువాదం: రఘువర్మ

# ఈ వారం కవిత్వం



# కాలగమనం

కాలం ఎన్నో ప్రశ్నల సమాహారం
జ్ఞానశూన్యతే అంధత్వం
సామాజికీకరణే ప్రగతి మంత్రం
కలలే కాదు కర్తవ్య నిర్వహణే
సాధికారతకు సింహద్వారం
వాస్తవికతే వ్యక్తిత్వ వికాసానికి
సాక్షీభూతం
తప్పుడు మార్గమో పాపకూపం
మానవతతే వసుధైక
కుటుంబ తత్త్వం
స్వతంత్రతే సమరోత్సాహ
సమరశీలత్వం
చపలచిత్తమే చరిత్రహీనత్వం
కాలహరణమే కష్టనష్టాలకు
కాణాచి
వేలవేల ప్రశ్నలకు సమాధానం
శ్రమ జీవన సౌందర్యం.

– అంకాల సోమయ్య

# ఒకరికి ఒకరమై!

తారతమ్యాలు లేని దారిలో
ఒకరికి ఒకరమై కలిసి నడుద్దాం
అనుమానపు ముళ్ళను తొలిగించి
నమ్మకాల వారధిపైన అడుగేద్దాం
భేదాలను బందీలను చేస్తూనే
కల్మషం లేని మనసుకు
సరికొత్త ఆవిష్కరణ చేసుకుందాం
చూపులకే పరిమితం చేయకుండా
ముందుచూపుకు పదును పెడదాం
సమసమాన బాటపైన తివాచీ పరచి
చక్కటి గుణాన్ని ఆహ్వానించుదాం
మంచి చెడును సమపాళ్ళుగా చేసి
ఒడిదుడుకులను పంచుకుందాం
కోరికల పాముకు కోరలు తెంచి
ఉన్నంతలో బతుక్కి
భరోసాన్నిద్దాం
ముచ్చటగా
ప్రేమించుకుంటూనే
ముచ్చట్లతో మురిపాన్ని
పంచుదాం
అపోహలకు కళ్లెం
తొడుగుతూనే
అనర్థాలను ఆవల
తోచేస్తూ వెళ్దాం
కష్టాలను తూకం
వేసుకుంటూ
సమానంగా
పంచుకుంటూ జీవిద్దాం
ప్రేమంటే ఆశకు నిర్వచనం కాకుండా
పవిత్రంగా పదిలంగా చూసుకుందాం



మనం ప్రేమించుకుందాం
స్వచ్ఛంగా స్వేచ్ఛగా సమానంగా.

– నరెద్దుల రాజారెడ్డి

సింగిల్ పేజీ కథ

# సైబర్ క్రైమ్

ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కు క్రితం ఒక ప్రముఖ బ్యాంకు భారీ సైబర్ దొంగతనం గురించి ఫిర్యాదు చేసింది. ప్రజల్లో కోల్పోయిన నమ్మకాన్ని తిరిగి తీసుకురావాలంటే ఈ కేసును ఛేదించడం అతనికి అత్యంత సవాలుతో కూడిన పనిగా మారింది. వెంటనే తన సైబర్‌క్రైమ్ బృందాన్ని సమకూర్చుకుని డిజిటల్ ఆధారాలకోసం అన్వేషణ ప్రారంభించాడు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ అడ్రసులు, లాగిన్ రికార్డ్స్ వంటి వివరాలను క్షుణ్ణంగా విశ్లేషించాడు.

సంతోష్ తన బృందంతో కలిసి నెట్‌వర్క్ ఫైర్‌వాల్స్ ఎన్‌క్రిప్షన్ పద్ధతులను పరిశీలించాడు. సంతోష్ బృందానికి రాత్రీ, పగలు తేడా లేకుండా పోయింది. అర్ధరాత్రి వరకు ఆఫీసులోనే ఉండి వేల సంఖ్యలో కోడింగ్ లైన్లను పరిశీలించడం దినచర్యగా మారింది. ఒక సాయంత్రం ట్రాన్స్‌ఫర్ ప్యాటర్న్‌ను గమనిస్తున్నప్పుడు సంతోష్‌కు ఒక ఆసక్తికర విషయం కనిపించింది. చోరీకి గురైన ప్రతి చిన్నమొత్తం చివరకు ఒకే ఒక డిజిటల్ వాలెట్‌కు చేరుతోంది. వేల లావాదేవీల మధ్య దాన్ని చాలా తెలివిగా దాచారు. కానీ సంతోష్ నిశిత పరిశీలనలో అది దొరికిపోయింది. ఆ వాలెట్ నుండి నిధులు డార్క్ వెబ్



ద్వారా క్రిప్టోకరెన్సీ రూపంలోకి మారుతున్నాయని గుర్తించారు. పై అధికారుల అనుమతితో ఆ వాలెట్ కదలికలను ట్రాక్ చేయడం ప్రారంభించాడు. ఆ దారి ఒక డార్క్ వెబ్‌మార్కెట్ ప్లేస్‌కు దారి తీసింది. అక్కడ దొంగిలించిన డేటాను విక్రయిస్తున్నారు. నిందితుడు ఘోస్ట్‌రన్నర్ అనే యూజర్ నేమ్‌తో వ్యవహరిస్తున్నాడు. అక్కడ కూడా ఎటువంటి వ్యక్తిగత వివరాలు లేవు.

నిందితుడిని పట్టుకోవడానికి సైబర్ టీమ్ ఒక డిజిటల్ ట్రాప్ ఏర్పాటు చేసింది. కొనుగోలుదారులుగా నటిస్తూ అతనితో సంభాషణ ప్రారంభించాడు. కొన్నిరోజుల నిరీక్షణ తర్వాత ఘోస్ట్‌రన్నర్ స్పందించాడు. లైవ్‌చాట్‌లో డేటా బేరమాడుతున్న సమయంలో అతను ఒక చిన్న పొరపాటు చేశాడు. కేవలం కొన్ని సెకన్‌ల పాటు వివిఎన్ యాక్టివేట్ చేయకుండా లాగిన్ అయ్యాడు. ఆ కొద్ది సమయమే పోలీసులకు సరిపోయింది. అతని సిస్టమ్ నుండి వెలువడిన డిజిటల్ సిగ్నల్స్ ఆధారంగా భౌగోళిక ప్రాంతాన్ని గుర్తించారు. క్షణాల్లో సంతోష్ బృందం అతని అసలు ఐపీ అడ్రస్‌ను ట్రాక్ చేసింది.

ఆశ్చర్యంగా ఆ అడ్రస్ నగరానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక మారుమూల గ్రామంలోని అపార్ట్‌మెంట్‌ను చూపించింది. అంత దూరంలో ఉండీ ఇంత భారీ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడని తెలిసి సంతోష్ ఆశ్చర్యపోయాడు. బహుషా గ్రామీణ ప్రాంతం అయితే ఎవరికీ అనుమానం రాదని నిందితుడు భావించి ఉంటాడు. వెంటనే ఒక ప్రత్యేక బృందంతో కలిసి ఆ గ్రామానికి బయలుదేరాడు. పోలీసు వాహనాలు ఆ అపార్ట్‌మెంట్‌ను చుట్టుముట్టాయి. సంతోష్ తన బృందంతో కలిసి ఆ గదిలోకి వెళ్లినప్పుడు అక్కడ ఒక యువకుడు పదుల సంఖ్యలో ఉన్న స్క్రీన్ల ముందు కూర్చుని వేగంగా టైప్ చేస్తూ కనిపించాడు. పోలీసులను చూడగానే అతను నిర్ఘాంతపోయాడు. ఆ గది నిండా హై స్పీడ్ సర్వర్లు, హార్డ్‌డ్రైవ్‌లు, నకిలీ ఐడెండిటీ కార్డులు, చోరీ చేసిన డేటా లభించాయి. నిందితుడి కంప్యూటర్ సిస్టమ్స్ అన్నీ అధునాతన సాఫ్ట్‌వేర్లతో నిండి ఉన్నాయి. ఈ పరికరాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించారు. అక్కడ లభించిన ఆధారాలు నిందితుడికి వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాలుగా మారాయి. విచారణలో ఆ యువకుడు తన నేరాన్ని అంగీకరించాడు.మొదట సరదాకి హ్యాకింగ్ ప్రారంభించి, ఈ తర్వాత సులభంగా డబ్బు సంపాదించాలనే వ్యసనంతో నేరస్తుడిగా మారినట్లు తెలిసింది. పదికోట్ల భారీ సొమ్మును విదేశీ ఖాతాలకు మళ్ళించేలోపే సంతోష్ బృందం అతడిని అడ్డుకుంది. సంతోష్ చొరవతో బాధితులకు తిరిగి వారి సొమ్ము చేరింది. మీడియా పోలీసుల సమయస్ఫూర్తిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రశంసించింది.

డిజిటల్ భద్రతపై ప్రజల్లో మళ్లీ నమ్మకం ఏర్పడింది. కేసు ఛేదన అనంతరం ఇన్‌స్పెక్టర్ సంతోష్ మీడియా ప్రతినిధులుతో "నేరం చేసే పద్ధతి మారవచ్చు. కానీ న్యాయం ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. నేరం వీధుల్లో జరిగినా, సైబర్ ప్రపంచంలో జరిగినా, సత్యాన్ని వెలికితీసి నిందితులను పట్టుకోవడానికి పోలీస్‌శాఖ ఎప్పుడూ శ్రమిస్తూనే ఉంటుంది.టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది నేరగాళ్లు కొత్తదారులు వెతుకుతున్నారు.కనుక ప్రజలు కూడా డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా ఉండాలి. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయకూడదు. ఎవరైనా బ్యాంకు అధికారులమని ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పకూడదు. మీ పాస్‌వర్డ్‌లను తరచుగా మారుస్తూ, టూ–ఫ్యాక్టర్ అథెంటికేషన్ వంటి పద్ధతులను అలవాటు చేసుకోవాలి. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే '1930' హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా మీ డబ్బును కాపాడుకోవచ్చు. ఈ విజయం కేవలం పోలీసులది మాత్రమే కాదు. ప్రజల సహకారంతోనే సాధ్యమైంది" అన్నాడు.

– సి.హెచ్.ప్రతాప్

# ద్వీపాల సమూహం లక్షద్వీపం

**ద్వీపం అంటే చుట్టూ నీరు ఉండి మధ్యలో భూమి ఉంటె ద్వీపం అని మనం చదుకున్నాం. మరి అలాంటి భూభాగం సాధారణంగా నదిలో సముద్రంలో ఉంటుంది అలాంటి చోట సినిమా షూటింగ్‌లు బాగా జరుగుతుంటాయి.**

ద్వీపం అనేసరికి మనకి బాగా గుర్తుకు వచ్చేది శ్రీలంక మన పౌరాణికాలలో ఈ ద్వీపం గురించి ప్రస్తావన ఉంది. ఆ విధంగా మనకి ద్వీపం గురించి తెలిసింది. మనకి బాగా తెలిసిన కేరళ రాష్ట్రం.

అరేబియన్ మహా సముద్రం తీరం.. అందులో ఉంది అందాల లక్ష ద్వీపం. పేరుకే లక్ష ద్వీపం అక్కడ లక్ష ద్వీపాలు లేవు కేవలం పదకొండు ద్వీపాలలో మాత్రమే జనావాసం ఉంది. మిగతా చిన్న ద్వీపాలలో నివాస యోగ్యం కాదు.



అందులో అగత్తి బంగారం, కడమత్ కవరతి, కల్పేన్ని మినికోయ్ ద్వీపాలలోకి మాత్రమే యాత్రికులకు ప్రవేశం ఉంది. ఒక్కొక్క ద్వీపాలలోకి వెళ్ళడానికి అనుమతి తీసుకోవాలి.

అగత్తి ద్వీపంలో విమానాశ్రయం ఉంది. ఇక్కడ ఎయిర్ ఇండియా ఏటిఆర్ అనే చిన్న రకం విమానాలను నడుపుతోంది. కొచ్చి విమానాశ్రయం నుండి ఇక్కడికి గంట ప్రయాణం పడుతుంది. కోచికి 290 కిలోమీటర్ల దూరం ఉంది కల్పేన్ని ద్వీపం. కవరతి నుండి 120 కిలోమీటర్ల దూరంలో ఉంది ఆండ్రొత్ ద్వీపం. లక్ష ద్వీపంలోని అతి మనోహరమైన ప్రదేశం కడమత్ ద్వీపం. అగతి ద్వీపం నుండి 80 కిలోమీర్ల దూరం బీచ్ ఉంది. మద్యం ఉపయోగించడానికి అనుమతి ఉన్న ఏక ద్వీపం బంగారం ద్వీపం. వెడ్డింగ్ డెస్టినేషన్ ద్వీపం అని పిలుస్తారు. హానీమూన్ యాత్రికుల స్వర్గ ద్వీపం బంగారం. అలాగే మినికోయ్ ద్వీపం మాలి ద్వీపానికి డూప్లికేట్ అంటారు.

లక్ష ద్వీప యాత్ర వెళ్ళడానికి ముందుగా స్పాన్సర్‌ని చూడాలి ఇతని ఆహ్వానం లేకుండా లక్ష ద్వీపంలోకి వెళ్లలేం. స్పాన్సర్ లెటర్ తీసుకున్న తరువాత విమానం లేదా నౌక యాత్ర మనం ఎంచుకోవాల్సి ఉంటుంది. నౌక ద్వారా వెళ్లినవాళ్ళు కవరతి ద్వీపంలోని ఈస్టర్న్ జెట్టిలో దిగాలి. విమానంలో వెళ్లినవాళ్ళు అగతి విమానాశ్రయంలో దిగాలి.

ఈ ద్వీపంలో విమానం లాండింగ్ చుడడానికి ఎంతో మనోహరంగా ఉంటుంది. స్పాన్సర్ లేఖ తీసుకుని అప్లికేషన్ పూరించి పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందాలి. ఆధార్ కార్డు కాపీ, మూడు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, యాత్ర వివరాలు జత చేసి కొచ్చిలోని లక్ష ద్వీపంలోని కార్య నిర్వాణాధికారికి సమర్పించాలి.

అప్పుడు వారు నిర్దేశించిన రుసుము చెల్లించాలి. దాని తరువాత నెల రోజులలోపు అనుమతి పత్రం వస్తుంది. పర్మిట్ పత్రం వచ్చిన పదిహేను రోజులలో లక్ష ద్వీపం యాత్ర ముగించాలి. దీనికోసం ప్రభుత్వ ప్రైవేట్ టూర్ ప్యాకేజీలు ఉన్నాయ్.

కొచ్చి నగరంలోని వెల్లింగ్టన్ ఐలాండ్ నుండి షిప్ బయల్దేరుతుంది. మూడు గంటల ముందు షిప్‌లోకి బోర్డింగ్ అవ్వాలి. షిప్ డెక్ మీద నిలబడితే ప్రశాంతమైన అరేబియన్ సముద్రం ఎంతో అందంగా కనిపిస్తుంది. అలా ముందుకు పోయేకొద్దీ సముద్రం భయంకరంగా మారి ఎంతో హెరెత్తిస్తుంది. సుమారు పదిహేను డిగ్రీలు నౌక వాలి పోతుంది. వర్షాకాలం తుపాను వేళలో ముప్పై డిగ్రీలకి వాలిపోతుంది. ఆ ప్రయాణం భయాన్ని నింపుతుంది. ఆ తరువాత ద్వీపంలోకి మనం అడుగు పెట్టినప్పుడు కలిగే అనుభూతి వేరు చుట్టూ సముద్రం పాల నురుగు లాంటి ఇసుక తిన్నెలు కొత్త లోకం అది. సాండ్ బీచ్ అనుభూతి వర్ణించనలవి కాదు. అలాగే సముద్రంలో నుండి సూర్యోదయం, సూర్యాస్తమయం ఒక కొత్త అందాన్ని పరిచయం చేస్తుంది లక్ష ద్వీపం. 36 ద్వీప సమూహాల లక్ష ద్వీపంలో స్థలం కొని స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి లేదు. కేవలం పదకొండు ద్వీపాలలో మాత్రమే జన నివాస యోగ్యము.లక్ష ద్వీపయాత్ర కొత్త అనుభూతి అని చెప్పడంలో సందేహం లేదు.

– ఈ.ఎస్.మాధవన్

# నీటిచుక్క విలువ

నీరు అంటే జీవం, కానీ మనిషి దాన్ని సాధారణ పదార్థంగా చూసేస్తున్నాడు. మన కళ్లకు కనిపించని చుక్కలోనే ప్రపంచం అంతా దాగి ఉంది. ఆ చుక్క లేకపోతే జీవం శూన్యమవుతుంది, ప్రకృతి మూగదవుతుంది, మనిషి ఉనికి ఆగిపోతుంది. అందుకే నీటిచుక్క విలువ మనిషి ఊహించలేనంత గొప్పది. నదులు, వాగులు, చెరువులు మన దేశ ఆత్మలు. ఆ నీటి ప్రవాహమే పంటలకు ప్రాణం, జీవరాసులకు ఆహారం, భూమికి పులకరింపు. కానీ మనం ఆ నీటిని విలువైనదిగా చూడటం మానేశాం. పాత చెరువులు మూసుకుపోతున్నాయి,

మనిషి ఎదుగుదల పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నాడు. కాంక్రీటు అడవులు పెరుగుతున్నాయి, కానీ చెట్లు కరుగుతున్నాయి. ఆ చెట్లు లేకుండా వర్షం రావడం కష్టమే. వర్షం లేకుండా నీరు ఎక్కడి నుండి వస్తుంది? మనం భూమి కింద నుంచి నీటిని తీయగలుగుతున్నాం, కానీ తిరిగి దాన్ని భూమికి ఇవ్వడం మర్చిపోయాం. నీటి చుక్క విలువ తెలుసుకోవాలంటే దాహంతో ఉన్న రైతు ముఖం చూడాలి.

పొలంలో దురదృష్టంగా ఆరిపోయిన మొక్క పక్కన ఒక చుక్క నీరు పడితే అది ప్రాణం పొందుతుంది. అలా ఆ చుక్కకు జీవం ఉంది. ఒక చుక్క నీటిని వృథా చేస్తే ఒక ప్రాణం ఆరిపోతుంది. ఆ సత్యం మనం గ్రహించకపోతే రాబోయే తరాలు మనను ప్రశ్నిస్తాయి.

నీటి విలువ కేవలం వేసవిలో కాదు, ప్రతిక్షణం ఉంది. ఉదయాన్నే మనం తాగే ఒక గ్లాస్ నీరు మన దేహాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. మనం వృథా చేసిన ప్రతి చుక్క, ఎక్కడో ఒక పక్షి దాహంగా ఎదురు చూస్తుంది. ఒక చుక్క నీరు వృథా కాకుండా కాపాడటం అంటే ఒక ప్రాణం కాపాడినట్లే.

మన పెద్దలు నీటిని దేవతలుగా భావించారు. ఆ భావన వెనుక ఉన్నదీ ఒక గొప్ప బుద్ధి. నీరు పవిత్రం, అది మన జీవితానికి ప్రతీక. నీటిని గౌరవించడం అంటే జీవనాన్ని గౌరవించడం. ఈ సత్యం మళ్లీ మన చైతన్యంలో జాగృతం కావాలి.

ఇప్పుడు మనిషి సౌకర్యాల కోసం తాత్కాలికంగా ఆనకట్టలు కడుతున్నాడు, కానీ భవిష్యత్తు నీటి కొరతను దృష్టిలో పెట్టుకోవడం లేదు. ప్రతి గ్రామంలో ఒక చెరువు



ఉండాలి, ప్రతి ఇంట్లో ఒక చినుకును నిలబెట్టే ట్యాంక్ ఉండాలి. వర్షపు నీటిని సేకరించడం మన కర్తవ్యంగా మారాలి. ఒక చుక్క వృథా కాకుండా కాపాడితే ఒక ప్రపంచం నిలుస్తుంది.

నీరు మనకు నేర్పే పాఠం ఏమిటంటే అది ఎప్పుడూ దిగువకు వెళ్లినా మనసులో వినమ్రతని నేర్పుతుంది. చెరువులోగానీ గిన్నెలో గానీ అది ఒకే మృదుత్వంతో ఉంటుంది. మనిషి కూడా అలానే ఉండాలి. నీటిలా సజీవంగా, సరళంగా, పంచుకునే మనసుతో జీవించాలి. ఒక చుక్క నీరు సముద్రంలో కలిసినా తన స్వభావం కోల్పోదు. అది స్వచ్ఛతకు ప్రతీక. మనిషి కూడా తన స్వచ్ఛతను నిలబెట్టుకుంటూ, ప్రకృతితో కలిసి ఉండాలి. మనం నీటిని కాపాడితే అది మనకు తిరిగి జీవం ఇస్తుంది.

మనిషి ఎదుగుదలతో పాటు బాధ్యత కూడా పెరగాలి. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించడం మనలో ప్రతి ఒక్కరి ధర్మం. స్నానంలో, చేతులు కడిగేటప్పుడు, పొలాలకు నీరు పోయేటప్పుడు ప్రతి చుక్కకు గౌరవం ఇవ్వాలి. చిన్న జాగ్రత్త పెద్ద మార్పు తీసుకువస్తుంది.

ఒక చుక్క నీటితో పూవు వికసిస్తుంది, కానీ అదే చుక్కను వృథా చేస్తే పువ్వు ఎండిపోతుంది. జీవితం కూడా అలాగే నీటిని సద్వినియోగం చేసుకుంటే ప్రకృతి మనతో పాడుతుంది, దాన్ని వృథా చేస్తే నిశ్శబ్దమవుతుంది. నీరు ఉన్నంత కాలం మనం బతికే అవకాశం ఉంది.
కానీ నీరు లేని రోజులు వస్తే మానవజాతి శూన్యమవుతుంది. ఇది ఊహ కాదు, ఒక వాస్తవం. ఈ రోజు మనం నీటిని కాపాడితే భవిష్యత్తులో వాటిని మన పిల్లలు తాగుతారు.

నీటి చుక్క విలువ మనం దాహంగా ఉన్నప్పుడు మాత్రమే కాదు.. ఆ చుక్క లేకుండా భూమి ఉనికి కూడా అసాధ్యం. ఆ చుక్కనే వర్షం, ఆ చుక్కనే గంగ, ఆ చుక్కనే మన కన్నీరు. ఈ మూడు రూపాల్లో జీవితం తెలుస్తుంది.

ప్రకృతి మనకు ఇస్తున్న వరాలు పరిమితమైనవే. కానీ మన ఆశలు అంతం లేనివి. మనం ఈ లోభాన్ని ఆపకపోతే నీటి చుక్క మన చేతుల మధ్య నుంచే జారిపోతుంది. ఆ తర్వాత ఆ చుక్కను వెతికే మనిషి, తన స్వంత తప్పుపై కన్నీరు కారుస్తాడు. నీటి చుక్క విలువను పిల్లల నుంచే నేర్పాలి. పాఠశాలల్లో నీటి ప్రాముఖ్యతను చెప్పాలి. వర్షపు నీటిని సేకరించే చిన్న ప్రయత్నాలు కూడా భవిష్యత్తులో పెద్ద మార్పు తీసుకువస్తాయి. మనం చేసే ప్రతి చిన్న మార్పు భూమి కాపాడటానికి తొలి అడుగు అవుతుంది.



మనిషి నీటిని కాపాడితే ప్రకృతి మనిషిని కాపాడుతుంది. ఇదే జీవన సూత్రం. మనం నీటిని గౌరవించడం మొదలెడితే, భూమి మళ్లీ పచ్చగా నవ్వుతుంది. నీరు మనకు కేవలం దాహాన్ని తీర్చేది కాదు అది మన మనసును చల్లబరుస్తుంది, జీవనాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. ఒక చుక్క నీరు ఒక ఆశ. ఆ ఆశను కాపాడుకుందాం. అందుకే ప్రతి మనిషి హృదయంలో ఈ మాట ముద్రించుకోవాలి. "నీటి చుక్కను కాపాడితే జీవాన్ని కాపాడినట్లే."

నీటి చుక్క అంటే కేవలం ద్రవం కాదు, అది జీవన రేఖ. మనిషి రక్తంలో ఉన్న తేమే ఆ నీటి బహుమతి. భూమి మీద జీవజాతి పుట్టుక కూడా నీటి సాన్నిధ్యంతోనే. కాని ఈ విలువైన చుక్క నేడు మన నిర్లక్ష్యం వలన ప్రమాదంలో పడింది. పంటల పొలాలు దప్పికతో వణుకుతున్నాయి, నదులు బారిన పడుతున్నాయి. మనిషి నాగరికత ఎంత పెరిగినా నీరు లేకపోతే జీవితం మూలం కోల్పోతుంది.

ఒక చుక్క నీరు వృధా అయినప్పుడు, దాని వెనుక ఉన్న కృషి గురించి మనం ఎప్పుడైనా ఆలోచించామా? ఆ చుక్క కోసం మేఘం సముద్రం నుండి ఆవిరై, గాలిలో తేలి, వానగా మారి భూమిని తడిపి, చివరకు మన గ్లాస్‌లో పడుతుంది. ఆ ప్రయాణం ఎంత సుదీర్ఘం! ఒక చుక్క వెనుక ఉన్న ప్రకృతి యజ్ఞం మనం గ్రహించాలి.

నీరు కేవలం తాగడానికి కాదు, ఆలోచనలను నడిపించడానికి కూడా అవసరం. మట్టి దాహాన్ని తీర్చే నీరు, మనసు ఆలోచనలకు చల్లదనం ఇస్తుంది. మనిషి ఆగ్రహం, పోటీ, స్వార్థం మధ్య నీరు మానవత్వాన్ని గుర్తు చేస్తుంది. ప్రతి వర్షం కొత్త ఆశను తీసుకొస్తుంది; ప్రతి నది జీవన గీతాన్ని పాడుతుంది.

మన ఇళ్లలో ట్యాప్‌లు నిర్లక్ష్యంగా పొర్లే నీటి చుక్కలు, ఒక గ్రామం దాహాన్ని తీర్చగలవు. మనం ఉపయోగించే ప్రతి బిందువుకూ ఒక బాధ్యత ఉంది. కట్టడాల కింద, నగరాల మధ్య మాయమవుతున్న చెరువులు మన మనసును మేల్కొలపాలి. గ్రామీణ జీవితం నీటిపైనే ఆధారపడి ఉంది. చెరువు వాడి కూలిపోయినప్పుడు, పల్లె జీవన గీతం మూలుగుతుంది.

నీటి సంరక్షణ అంటే కేవలం ప్రభుత్వ పథకం కాదు, అది ప్రతి మనిషి సత్తా పరీక్ష. మనం వర్షపు నీటిని సేకరించగలిగితే, భూమి తల్లికి దాహం తీరుతుంది. చిన్న గుంట, ఒక పంట పొలం, ఒక చెట్టు రూట్ దగ్గర నీటి నిల్వ ఇవే పెద్ద విప్లవాలకు ఆరంభాలు. ప్రతి ఇంటి వద్ద చిన్న చుక్కలను కాపాడితే, భూమి మొత్తం తడవుతుంది.

మనిషి నీటిని గౌరవించాలి, ఎందుకంటే అదే మనిషిని జీవంతో ఉంచుతుంది. నీరు లేకుంటే సృష్టి నిర్జీవం అవుతుంది. సముద్రపు అలలలో, వర్షపు మేఘాల్లో, నదుల ప్రవాహంలో ఉన్న ఆ శక్తిని మనం అనుభవించాలి. నీరు కదలికలో ఉన్నప్పుడే జీవం పులకిస్తుంది. అదే నీటి సత్యం.

– డా. చిటికెన కిరణ్‌కుమార్

## రచనలకు ఆహ్వానం

**రచయితల నుండి కథలు, కవితలు, సమకాలీన వ్యాసాలు స్వాగతిస్తున్నాం. రచనలతో పాటు మీ పేరు, చిరునామా, హామీపత్రం తప్పనిసరిగా జత చేయాలి. ఎంపిక కాని రచనలు తిప్పి పంపగోరేవారు తగిన పోస్టేజీ జత చేసిన కవరు పంపించాలి. ఇతర పత్రికల పరిశీలనలో ఉన్న రచనలు దయచేసి పంపించకండి. రచనలు పంపించాల్సిన చిరునామా: ఎడిటర్, ఆదివారం వార్త, నం.396, లోయర్ ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. sunmagvaartha@gmail.com**

కథ

# పట్టుదలతో సాధ్యమే

అనగనగా ఒక దట్టమైన అడవి. ఆ అడవిలో గాజీ అనే ముసలి ఏనుగు ఉండేది. గాజీ చాలా మంచిది, అడవిలోని జంతువులన్నింటికీ ఎంతో సహాయం చేసేది. కానీ కాలక్రమేణా గాజీకి తీవ్రమైన అనారోగ్యం చేసింది. అది చూసి తన పిల్లలైన రాజీ, బాజీలు ఎంతో ఆందోళన చెందారు. వారు గాజీని అడవి వైద్యుడైన భల్లు అనే ఎలుగుబంటి దగ్గరకు తీసుకువెళ్లారు.

గాజీని పరీక్షించిన భల్లు ముఖం గంభీరంగా మారింది. "మీ అమ్మ ప్రాణాలు నిలబడాలంటే సంజీవిని ఆకులతో వైద్యం చేయాలి. ఆకాశాన్ని తాకేలా ఉన్న ఆ నీలి పర్వతం పైన మాత్రమే దొరికే సంజీవిని మొక్క ఆకులను మీరు తీసుకురావాలి" అని చెప్పాడు.

ఈ విషయం తెలిసిన అడవిలోని జంతువులు రాజీ, బాజీల దగ్గరకు వచ్చాయి.

"పిల్లలూ! ఆ పర్వతం ఎక్కే దారిలో లోయలు, రాళ్లు ఉంటాయి. అంత ఎత్తు ఎక్కడం ప్రమాదకరం, అసాధ్యం కూడా" అని హెచ్చరించాయి.

జంతువుల మాటలు విని బాజీ భయపడ్డాడు.. "అక్కా! అంత పెద్ద పర్వతం మనం ఎలా ఎక్కగలం? ఒక్క అడుగు తప్పితే లోయలో పడిపోతామేమో" అన్నాడు దిగులుగా.

అప్పుడు రాజీ తన తమ్ముడికి ధైర్యం చెప్పింది."లక్ష్యాన్ని చూసి భయపడకుండా పట్టుదలతో ప్రయత్నిస్తే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చు" అని అమ్మ ఎప్పుడూ చెప్పేది కదా?" అని ప్రశ్నించింది.

"అవునన్నట్టు" తలాడించాడు బాజీ.

"వేయి అడుగుల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. మనం శిఖరం వైపు చూడొద్దు, మన ముందున్న ఒక్క అడుగు వైపు చూద్దాం" అంది.

రాజీ మాటలతో బాజీకి ధైర్యం వచ్చింది. ఇద్దరూ కలిసి పర్వతం వైపు బయలుదేరారు.




మొదటి రోజు వారు అతి కష్టం మీద పర్వతం అడుగు భాగాన ఉన్న రాళ్లను దాటారు. అది చాలా చిన్న దూరమే కానీ, సాధించగలమనే నమ్మకాన్ని ఇచ్చింది. అలా వారు చిన్న చిన్న లక్ష్యాలు ఏర్పాటు చేసుకుంటూ ముందుకు సాగారు. అలుపు వచ్చినా, కష్టంగా అనిపించినా ఆగిపోకుండా పర్వతం ఎక్కుతూనే ఉన్నారు.

జంతువులన్నీ అసాధ్యమన్న పనిని సుసాధ్యం చేశారు. ఎట్టకేలకు శిఖరం చేరుకుని సంజీవిని ఆకులను సేకరించారు. జాగ్రత్తగా తిరిగి వచ్చి ఆ ఆకులను భల్లుకు ఇచ్చారు. వైద్యం చేసిన కొద్దిసేపటికే గాజీ కళ్లు తెరిచి, తన పిల్లలను చూసి గర్వంగా హత్తుకుంది. అసాధ్యమని వారించిన జంతువులన్నీ రాజీ, బాజీల పట్టుదలను చూసి ఆశ్చర్యపోయాయి.

– పేట యుగంధర్, వెదురుకుప్పం



వార్త ఆదివారం



## బాలగేయం

### సెల్‌ఫోన్ వద్దు.. పుస్తకమే ముద్దు



అమ్మ, నాన్న
మాట వినాలి.

గురువులు
బాట నడవాలి
ఆటలు ఆడాలి
పాటలు పాడాలి
నవ్వులు పంచాలి

ముందుకు సాగాలి
సెల్ ఫోన్ విడవాలి
పుస్తకం పట్టాలి.

మంచిగ చదవాలి
జ్ఞానాన్ని పొందాలి
సెల్ ఫోన్ వద్దు
పుస్తకమే ముద్దు

–చిత్రాడ కిషోర్ కుమార్

## చిన్నారుల ప్రశ్నలకు వార్త సిఎండి, మేనేజింగ్ ఎడిటర్ గిరీష్ అంకుల్ సమాధానాలు

**ఎమ్.వాగ్దేవి, గుంటూరు**

ప్రశ్న: వాతావరణంలోని మార్పులను శాస్త్రీయంగా ఎలా గుర్తిస్తారు?

**జవాబు:** కోట్లకొద్ది గ్రహాలు, నక్షత్రాలతో కళ్ల మిరుమిట్లు గొలిపే అంతరిక్షం అనే అద్భుత ప్రపంచం నుంచి కొన్ని శక్తిమంతమైన కిరణాలు, రేణువులు నిరంతరం మన భూవాతావరణం లోకి ప్రవేశిస్తుంటాయి. ఆ విధంగా ప్రవేశించిన ఆ ప్రత్యేకమైన రేణువుల ఆధారంగా మన భూ ఉపరితల వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను ముందుగానే గుర్తించవచ్చని శాస్త్రజ్ఞులు ఊహిస్తు న్నారు.అంతరిక్షం నుంచి కొన్ని కాస్మిక్ కిరణణలు వాతావరణం పైపొరలను ఢీకొనగానే వాటి నుంచి కొన్ని రేణువులు వానజల్లుగా ఉద్భవించి భూ వాతావరణం లోకి ప్రవేశిస్తాయి. ఈ వవింగా ఏర్పడిన ఈ రేణువుల సంఖ్యలను లెక్కించడం ద్వారా వాతావరణ ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పులను ముందుగానే గుర్తించవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.



**కె.రాహుల్, కందిగల్ గేట్**

**ప్రశ్న: సాలెగూడులోకి వచ్చిన ఏదైనా పురుగు దారాలకు అతుక్కుపోతున్నప్పుడు సాలీడు ఎలా తిరగలుగుతుంది?**

**జవాబు:** గూడులో అన్ని దారాలకు జిగురు లాంటి పదార్థం ఉండదు. కొన్ని దారాలకు జిగురును స్రవించనీయని(అంటుకోని విధంగా) విధంగా చేసుకొని గూడులో తాను తిరగడానికి కొన్ని దారులను ఏర్పరచుకుంటుంది. ఆ దారులేమిటో దానికే తెలిసివుంటాయి.



# మేటి బౌలర్ జస్ప్రీత్ బుమ్రా

**2026 టి20 ప్రపంచ కప్‌లో జస్ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా, 6.21 ఎకానమీ రేట్‌తో 14 వికెట్లు పడగొట్టి, సంయుక్తంగా అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో 4 వికెట్లకు 15 పరుగులిచ్చి భారత్ టైటిల్‌ను నిలబెట్టుకోవడంలో సహాయపడినందుకు అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.**

జస్ప్రీత్ బుమ్రా ఒక ప్రీమియర్, ఎలైట్‌ఫార్మాట్ ఫాస్ట్ బౌలర్. అసాధారణమైన, రికార్డు బ్రేకింగ్ గణాంకాలు అతని సొంతం. ఇందులో ప్రత్యేకించి 21 యేళ్లలోపు టెస్ట్ సగటు, 25 యేళ్లలోపు వన్ డే ఇంటర్నేషనల్ (ఒడిఐ) సగటు, 500కు పైగా అంతర్జాతీయ వికెట్లు ఉన్నాయి. ఒడిఐలలో 19 పరుగులకు 6 వికెట్లు; టెస్టులలో 27 పరుగులకు 6 వికెట్లు అతని అత్యుత్తమ గణాంకాలు. 4.17 ఎకానమీ రేటుతో 15 వికెట్లు కొల్లగొట్టి 2024 టి20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ దక్కించుకున్న జస్ప్రీత్ 5 సార్లు ఐపిఎల్ ఛాంపియన్. ఐదు సార్లు ఐపిఎల్ టైటిల్ విజేత అయిన ముంబై ఇండియన్స్ జట్టులో (2013 అరంగేట్ర సీజన్, 2015, 2017, 2019,2020) ఆయన కీలక సభ్యుడు. జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్‌ఫార్మాట్ బౌలర్‌గా విస్తృతంగా పరిగణించబడ్డాడు.



## కుటుంబ నేపథ్యం

జస్ప్రీత్ బుమ్రా తల్లి పేరు దల్జిత్ బుమ్రా. ఆమె ఒక పాఠశాలలో రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్. బుమ్రాకు ఐదు సంవత్సరాల వయసులో అతని తండ్రి మరణించడంతో, ఆమె బుమ్రా సహా అతని సోదరిని ఒంటరిగానే పెంచి పెద్దచేసింది. జస్ప్రీత్ తరచుగా తాను ప్రేరణ కోసం ఎక్కడికో వెళ్లవలసిన అవసరం లేదు, అది ఇంట్లోనే తన తల్లి రూపంలో దొరికింది అని తన తల్లే తనకు అతిపెద్ద ప్రేరణ అని చెబుతాడు. తన కొడుకుకు క్రికెట్ పట్ల మక్కువను గమనించి అతనిలో తన కలలను సాకారం చేసుకోగల సామర్థ్యం ఉందని నిర్ధారించుకుంది. ఆమె గతంలో వారు అనుభవించిన కష్టాలను తలచుకుంటూ మొట్టమొదటిసారి జస్ప్రీత్ ఐపిఎల్ మ్యాచ్‌లో ఆడటం టెలివిజన్‌లో చూసినప్పటి విషయాన్ని గుర్తు చేసుకుంటూ ఆమె ఎలా ఏడ్చారో భావోద్వేగంగా తెలిపింది. సాధారణంగా దల్జీత్ ఫొటోలు బహిరంగంగా అందుబాటులో లేనప్పటికీ, సోషల్ మీడియాలో బుమ్రా షేర్ చేసిన కుటుంబ ఫొటోలలో, ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీకి ఇచ్చిన ఇంటర్వ్యూలలో కనిపించారు.

తన అత్యుత్తమ బౌలింగ్ ప్రతిభతో భారత్‌కు చారిత్రాత్మక టి20 ప్రపంచ కప్ విజయాన్ని అందించడం ద్వారా అతను ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ అని ఎందుకు పిలువబడ్డాడో మళ్ళీ నిరూపించుకున్నాడు. అయితే, అతని ప్రస్థానం మాత్రం పూలబాటతో ప్రారంభం కాలేదు. 5 సం॥ వయసులో అతను తన తండ్రిని కోల్పోయాడు. అతని తల్లి దల్జిత్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్‌గా 16 నుండి 18 గంటలు పనిచేస్తూ ఒంటరిగా ఇద్దరు పిల్లలను పెంచింది. జస్ప్రీత్ సాంప్రదాయ ఉద్యోగంతో స్థిరమైన జీవితం గడపాలని, తాను కన్న కలలను సాకారం చేసుకోవాలని కాంక్షించేవారు. అందుకు ఆమె తన సంపూర్ణ సహకారాన్ని అందించేదే తప్ప ఎప్పుడు ఆజ్ఞాపించేది కాదు. తీవ్రమైన ఆర్థిక వత్తిడిలోనూ అతని తల్లి అచంచల విశ్వాసంతో, ఆ పిల్లవాడు ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా ఎదిగి భారత జట్టు మూడవసారి టి20 ప్రపంచ కప్ విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. భర్త మరణం తర్వాత దల్జిత్ కౌర్ తన సంతానమైన జస్ప్రీత్, అతని అక్క జుహికాను ఒంటరిగా పెంచిన ఉక్కు సంకల్పం గల మహిళ. ఆమె అహ్మదాబాద్‌లోని నిర్మాణ్ హైస్కూల్‌లో వైస్ ప్రిన్సిపాల్‌గా పని చేసారు. వరుణ్ సెల్లీ అనే ఇంజినీర్‌ను వివాహం చేసుకున్న జస్ప్రీత్ అక్క జుహికా బుమ్రా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. తన సోదరితో సన్నిహిత బంధాన్ని పంచుకునే జస్ప్రీత్ ప్రతి సంవత్సరం ఆమెతో కలిసి రక్షా బంధన్ పండుగను వేడుకగా జరుపుకుంటాడు. జస్ప్రీత్ కుటుంబం, ముఖ్యంగా అతని తల్లి, అతని జైత్రయాత్రలో కీలక పాత్ర పోషించారు. అతని భార్య సంజన కూడా క్రీడా ప్రసారాలలో కెరీర్‌ను నిర్మించుకున్న సహాయక జీవిత భాగస్వామి. వ్యక్తిగతంగా వారిరువురు తమ తమ రంగాలలో విజయాలు సాధించినప్పటికీ, వారు తమ కుటుంబ జీవితానికి కూడా సమ ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం.

– యేచన్ చంద్రశేఖర్

# తపనతో సాధించొచ్చు

**మన** జీవితంలో ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధించాలని కోరుకుంటారు. చిన్నవాడు నుండి పెద్దవాడు వరకు ప్రతి ఒక్కరి మనసులో ఒక కల ఉంటుంది. కొందరు మంచి విద్యార్థిగా ఎదగాలని కోరుకుంటారు, మరికొందరు మంచి ఉద్యోగం పొందాలని ఆశిస్తారు. ఇంకొందరు వ్యాపారంలో, కళలలో లేదా క్రీడలలో గొప్ప విజయాలు సాధించాలని కలలు కంటారు. అయితే ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధించలేరు. కొందరే తమ లక్ష్యాలను చేరుకుంటారు. దీనికి కారణం ఏమిటి అనే ప్రశ్నకు ఒక ముఖ్యమైన సమాధానం 'తపన'.

తపన అంటే సాధించాలనే గాఢమైన కోరిక, మనసులో మండే ఆరాటం. సాధారణ కోరికతో విజయాలు రావు. గట్టి తపన ఉంటేనే మనిషి కష్టాలను ఎదుర్కొంటూ ముందుకు సాగగలడు. తపన ఉన్న వ్యక్తి ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గడు. ఓటమిని చూసినా భయపడడు. తన లక్ష్యాన్ని చేరుకునే వరకు ప్రయత్నం చేస్తూనే ఉంటాడు. అందుకే తపనను విజయానికి అసలు రహస్యంగా భావిస్తారు.

మన చుట్టూ చూస్తే తపనతో గొప్ప విజయాలు సాధించిన వ్యక్తుల ఉదాహరణలు అనేకం కనిపిస్తాయి. చిన్న కుటుంబంలో పుట్టి పెద్ద స్థాయికి ఎదిగినవారు ఉన్నారు. పేదరికం, కష్టాలు, సమస్యలు ఎదురైనా తమ కలలను వదిలిపెట్టకుండా కష్టపడి ముందుకు సాగినవారే చివరికి విజయాన్ని అందుకున్నారు. వారి విజయానికి మూల కారణం వారి మనసులో ఉన్న తపన.

తపన ఉన్న వ్యక్తి సమయాన్ని విలువైనదిగా భావిస్తాడు. అతను తన లక్ష్యాన్ని గుర్తుంచుకొని ప్రతి రోజూ కొంచెం కొంచెంగా ముందుకు సాగుతాడు. అలసట వచ్చినా ఆగడు. ఎందుకంటే అతనికి తన లక్ష్యం ఎంతో ముఖ్యమైనది. తపన మనిషిలో పట్టుదల, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఈ లక్షణాలు కలిసినప్పుడు విజయం దూరంగా ఉండదు.

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే తపన మనలో సృజనాత్మకతను పెంచుతుంది. ఒక పని చేయాలని గట్టి తపన ఉన్నప్పుడు మనం కొత్త మార్గాలను వెతుకుతాం. సమస్యలు వచ్చినప్పుడు వాటికి పరిష్కారాలను కనుగొనడానికి ప్రయత్నిస్తాం. ఈ విధంగా మన ఆలోచనా శక్తి పెరుగుతుంది. అదే మన ఎదుగుదలకు



సహాయపడుతుంది.

అయితే తపన మాత్రమే ఉంటే సరిపోదు. దానికి తోడు కష్టం, పట్టుదల, క్రమశిక్షణ కూడా అవసరం. తపన ఉన్నప్పటికీ పని చేయకుండా కూర్చుంటే విజయం సాధ్యం కాదు. తపన మనకు ప్రేరణ ఇస్తుంది; కష్టం మనను లక్ష్యానికి దగ్గర చేస్తుంది. ఈ రెండూ కలిసినప్పుడు మన జీవితంలో మంచి ఫలితాలు వస్తాయి.

చాలా మంది మొదట పెద్ద కలలు కనుతారు కానీ మధ్యలోనే విసుగెత్తి ఆగిపోతారు. చిన్న అడ్డంకి వచ్చినా వెనక్కి తగ్గిపోతారు. ఇది తపన లేకపోవడం వల్ల జరుగుతుంది. నిజమైన తపన ఉన్నప్పుడు మనం ఓటమిని కూడా ఒక పాఠంగా తీసుకుంటాం. మళ్లీ లేచి మరింత శక్తితో ముందుకు సాగుతాం. ఇదే విజయవంతుల ప్రత్యేక లక్షణం.

విద్యార్థుల జీవితంలో కూడా తపన చాలా ముఖ్యమైనది. ఒక విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలంటే చదువుపై ఆసక్తి, పట్టుదల మరియు తపన ఉండాలి. క్రమంగా చదువుతూ, గురువుల సలహాలను పాటిస్తూ, తన లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని కష్టపడితే అతను తప్పకుండా విజయాన్ని సాధిస్తాడు. తపన ఉన్న విద్యార్థి ఎప్పుడూ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉంటాడు.

మొత్తంగా చూస్తే తపన మనిషిని సాధారణ స్థాయి నుండి అసాధారణ స్థాయికి తీసుకెళ్తుంది. అది మనకు దిశను చూపించే దీపంలాంటిది. తపన ఉన్నవాడు తన జీవితాన్ని తానే నిర్మించుకుంటాడు. కష్టాలను అవకాశాలుగా మార్చుకుంటాడు. అందుకే ప్రతి ఒక్కరూ తమ మనసులో ఉన్న తపనను గుర్తించి దాన్ని పెంపొందించుకోవాలి.

చివరగా చెప్పాలంటే, విజయం అనేది అదృష్టం వల్ల కాదు. అది కష్టం, పట్టుదల, తపన కలిసి వచ్చిన ఫలితం. మనసులో గట్టి తపన ఉంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా మనం ముందుకు సాగగలుగుతాం. అందుకే తపన ఉన్నవారికి అసాధ్యం అనేది ఉండదు అని చెప్పడం తప్పు కాదు. విజయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ తమలో తపనను పెంచుకుంటే జీవితంలో ఎన్నో గొప్ప విజయాలను సాధించగలరు.

– తిప్పర్తి శ్రీనివాస్

సాయంత్రం 6 గంటలకి ఆఫీసు నుంచి రాగానే రామం "ఆలోచించు వసుధా, నీ కష్టం కొంతైనా తగ్గుతుంది ఇలా చేస్తే" అన్నాడు వసుధతో.

"ఎలా చేస్తే?" అంటూ రెట్టించింది వసుధ.

చేస్తున్న పని ఆపకుండా అతనికేసి తిరిగి "ఏమిటి?" అంది.

"ఇంట్లో పని ఎక్కువైపోయి అలసిపోతున్నావు కదా! వీలైతే రెండూ ఆలోచిద్దాం. ఈరోజు ఓ కంపెనీ వారు కొత్తగా తయారు చేసిన వాషింగ్ మిషన్‌లు మార్కెట్‌కి పరిచయం చేస్తూ మా ఆఫీసుకి వచ్చి, వాయిదాల

# శ్రీమతికోక కానుక


డా॥ దేవులపల్లి పద్మజ

"అంటే వినలేదన్నమాట.." అని లోపలే అనుకుంటూ.. అదే వాయిదాల పద్ధతిలో వాషింగ్ మిషన్ కొనుక్కుని "ఈ సంవత్సరం పెళ్ళిరోజు గుర్తుగా బట్టలు ఏదో మామూలుగా వేసుకునేవాటితో సరిపెట్టేద్దాం. ఏం..సరేనా" అన్నాడు రామం.

"ఇది మన పదవ పెళ్ళి రోజు కదా. ఎప్పటికీ మిగిలిపోయే అనుభూతులు ఉండాలని పట్టుచీర అడిగాను. పోనీండి కుదరకపోతే. బట్టలు ఉతకడం, ఇల్లు ఊడ్చడం నాకు అలవాటైన పనే కదా!" అంటూ సమాధానం చెప్పి, తెచ్చిన కాఫీ కప్పు చేతిలో పెట్టి వంట గదిలో కెళ్ళి ఎంతకీ బయటికి రాలేదు.

వంటగదిలోనే పిల్లల చేత చదివిస్తూ పని చేసుకుంటోంది. ఏం చేస్తోందో అనుకుంటూ లోపలికి వెళ్ళి అక్కడే ఉన్న స్టూల్ మీద కూర్చుని సీరియస్‌గా కూరలు తరుగుతున్న భార్యకేసి చూస్తూ పిలిచాడు.

పద్ధతిలో తక్కువ మొత్తం చెల్లించి తీసుకునే అవకాశం ఇచ్చారు. మా సెక్షన్‌లో ఉన్న కొంతమందికి ఆ సౌకర్యం లేనివారు అందరం కలిసి యాభైమంది ధర విషయంలో ఇంకా తగ్గిస్తే తీసుకుంటామని అడిగాము. దానికి అంగీకరించి ఒక్కొక్కటి ఎనిమిది వేలకు ఖాయం చేసాడు. నువ్వు సంతోషంగా ఒప్పుకుంటావని నా పేరు కూడా ఇచ్చేసాను. అదీ సంగతి. కాస్త నవ్వవా?" అంటూ తప్పు చేసిన వాడిలా చెవులు పట్టుకున్నాడు.



కథ

తండ్రిని చూసి పాప "అమ్మా! డాడీని చూడూ" అంటూ అరిచింది. ఆ అభినయం చూసిన వసుధ గలగలా నవ్వేసింది. జత కలిపాడు రామం. మీకు ఏది మంచిదనిపిస్తే అది చేయండి. నేను ఎప్పుడైనా అభ్యంతరం చెప్పానా. నేను ఆలోచిస్తున్నాను. మనసులో రెండు ఫోటోలు కనపడ్డాయి పక్క పక్కనే" అంది. "అలాగా! ఏమిటో అవి" రామం అడిగారు. నేనూ వాయిల్ చీరలో స్టైల్‌గా వాషింగ్ మిషన్ పక్కనే నిలబడినది, కంచిపట్టుచీర కట్టుకుని పీట మీద కూర్చుని బట్టలు ఉతికేస్తున్నట్టూ రెండు ఫోటోలు కనపడ్డాయి. నేను మొదటి ఫోటోకే టిక్ పెట్టేసాను" అంది. "హమ్మయ్య నా మనసు తేలిక పడింది. నిన్ను డిసప్పాయింట్ చేసానేమోనని అనుకున్నాను" అన్నాడు రామం.

"ఎందుకండీ అనవసర విషయాలకి అంత ప్రాధాన్యత ఇవ్వడం? వదిలేయండి" అంది.

హాల్లోకి వచ్చి పేపర్ తిరగేస్తూంటే రామం ఆలోచనలు గతంలోకి వెళ్లిపోతున్నాయి. కానీ కళ్ళు అక్షరాల వెంట పరిగెట్టడంలేదు. పది సం॥ వైవాహిక జీవితంలో ఎప్పుడూ ఏదీ అడగలేదు. పరిస్థితులకి తగినట్టుగా సర్దుకుపోతూ పరువుకి ఆత్మాభిమానానికి విలువ ఇస్తుంది. చిన్నతనం నుంచి టీచరైన తండ్రి నేర్పిన వాస్తవ పాఠాలు బాగానే నేర్చుకుంది. లేకపోతే అంతంత మాత్రం అయిన తన జీతంతో నేర్పుగా సంసారం నడుపుకొస్తోంది.

ఈ దశాబ్ద కాలంలో ఓ పట్టుచీరే కదా అడిగింది. నేను తన మనసు కష్టపెట్టానేమో.. ఎలాగోలా మొదటి మొత్తం వాయిదా ఏర్పాటు చేసి తనకిష్టమైన వంగపండు రంగు పట్టు చీర కూడా కొనేసి సర్‌ప్రైజ్ చేయాలన్న నిర్ణయానికి వచ్చి గబగబా తయారై బయటికి వెళ్ళిపోయాడు.

లేకపోతే అంతంత మాత్రం అయిన తన జీతంతో నేర్పుగా సంసారం నడుపుకొస్తోంది. ఈ దశాబ్ద కాలంలో ఓ పట్టుచీరే కదా అడిగింది. నేను తన మనసు కష్టపెట్టానేమో.. ఎలాగోలా మొదటి మొత్తం వాయిదా ఏర్పాటు చేసి తనకిష్టమైన వంగపండు రంగు పట్టు చీర కూడా కొనేసి సర్‌ప్రైజ్ చేయాలి ఓ నిర్ణయానికి వచ్చి గబగబా తయారై బయటికి వెళ్ళి పోయాడు.

........

పెళ్ళిరోజు రానే వచ్చింది... ఉదయమే భర్తకి శుభాకాంక్షలు చెప్తూ చేతిలో ఓ డ్రస్ పెట్టి త్వరగా "తయారవండి" అంది. పిల్లలకు కొత్త బట్టలు వేసి సిద్ధం చేసింది. రామం వచ్చేసరికి తన పెళ్ళినాటి చీరతో గుడికి వెళ్ళే ప్రయత్నంలో ఉంది.

"వసుధా! ఒకసారి ఇలా త్వరగా రావాలి" గట్టిగా అరిచాడు. ఏమైందో అని కంగారుగా లోపలికి వెళ్ళింది.

తన డ్రెసింగ్ టేబుల్ ముందు కూర్చుని "వసూ ఇదిగో! నాకు తెల్ల వెంట్రుకలొచ్చేసాయి. ఎలా మరి?" అన్నాడు హాస్యంగా.

"వసుధా! ఒకసారి ఇలా త్వరగా రావాలి" గట్టిగా అరిచాడు. ఏమైందో అని కంగారుగా లోపలికి వెళ్ళింది.
తన డ్రెసింగ్ టేబుల్ ముందు కూర్చుని "వసూ ఇదిగో! నాకు తెల్ల వెంట్రుకలొచ్చేసాయి. ఎలా మరి?" అన్నాడు హాస్యంగా.

"చాల్లెండి సంబరం.. ముందు దేవుడి దర్శనం చేసుకుని రావాలి రండి" అంది గది బయటికి అడుగులేస్తూ.

"ఆగు వసూ, చేయి పట్టి ఆపి కళ్ళు మూసి, వెనుక నుంచి ఓ చీర ఆమెకి చుట్టేసాడు.

వసుధ కళ్ళు తెరిచి చూసి ఆశ్చర్యంతో "ఎందుకండీ ఇవన్నీ?" అంది. "అదేమిటి? నువ్వు మాకు కొత్త బట్టలు ఇస్తే మేం కట్టేసుకోవాలి మారు మాట్లాడకుండా. నేను ఇస్తే నువ్వు మాట్లాడకూడదు" అన్నాడు. రామం, వసుధా పిల్లలు ఆటోలో దగ్గరలో ఉన్న ఆలయంలో దర్శనం చేసుకుని వచ్చేసారు. భర్త తెచ్చిన వంగపండు రంగు కంచి పట్టు చీర కట్టుకుంది.

గులాబ్ జామ్, పులిహోర మధ్య తరగతి పండగ మెనూతో భోజనం చేసి టీవీ చూస్తుండగా కాలింగ్ బెల్ మోగింది. బాబు వెళ్ళి తలుపు తీసాడు. వాషింగ్ మిషన్ తీసుకొచ్చి హాల్‌లో పెట్టి, డెమోకి కంపెనీ నుంచి మనిషి వస్తాడని చెప్పి వెళ్ళిపోయాడు.

తన ఇష్టం, కష్టం కూడా ఆలోచించే భర్తని ఇచ్చిన భగవంతునికి మనసులోనే కృతజ్ఞతలు తెలియజేసింది పిల్లలిద్దరూ కొత్త వస్తువుని చూసి సంబరపడుతూ దాని చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.

సాయంత్రం రామం, వసుధని, పిల్లలని తీసుకుని షికారుకని బయటికి తీసికెళ్ళాడు. "డాడీ పార్క్‌కి వెళదామా?" అన్నాడు బాబు.

"సినిమాకి వెళదాము" అంటోంది పాప నవ్వుతూ వాళ్ళకేసి చూసి ముగిసిపోతోంది వసుధ. ఆటో ఎక్కించి ఎపుడూ చూడని ప్రదేశం పేరు చెప్పి తీసికెళ్ళమన్నాడు రామం. ఓ పది నిమిషాల తర్వాత అక్కడ దింపేశాడు ఆటో అతను. జనసంచారం ఎక్కువ లేదుగానీ, దూరంగా నిర్మాణంలో ఉన్న ఇళ్ళు కనిపిస్తున్నాయి. "ఇక్కడ ఏమీ బాగా లేదు ఆడుకోడానికి డాడీ! ఇక్కడకి ఎందుకు తీసుకొచ్చారు?" అని బాబు నిరుత్సాహంగా అడుగుతున్నాడు.

ఓ నాలుగైదు వందల అడుగులు వేసాక అక్కడ ఆగమని పాపని చేయి వదిలి, షర్టు జేబులోంచి ఓ పేపర్ తీసి, భార్య చేతిలో ఉంచి "ఇదిగో వసుధా!" అంటూ ఆమె చేతిలో ఉంచాడు.

"ఏమిటిది?" అంటూ తీసుకుని చూసింది. ప్లాట్ రిజిస్ట్రేషన్ అయిన రెండు వందల గజాలు వసుధారామం పేరుతో ఉన్న దస్తావేజు.

వసుధ ఉలిక్కిపడి "ఏమిటండీ ఇదెలా వచ్చింది?" అని ప్రశ్నల ఒరవడి కురిపించేస్తోంది స్వరంలో కంగారూ, ఆశ్చర్యం, ఆనందం కలగలిపేసి.

ప్రశాంతంగా విను, ఆవేశపడకు, నేనూ భారమైన పనేమీ చేయలేదు.. నా ఉద్యోగం వచ్చినప్పటి నుంచి ఓవర్ టైం చేసిన మనీ అంతా వేరే ప్రత్యేకంగా దాస్తూ వచ్చాను. ఈ పన్నెండు సంవత్సరాలలో అది పెరిగి పెద్దదై మనకి ఈ స్థలం కొనిచ్చింది. దీనిని నీ పేరుతోనే కొన్నాను ఈ రోజు నీకు కానుకగా ఇద్దామని. సంతోషమే కదా!" అన్నాడు.

"ఈ కానుక ఇవ్వకపోయినా సంతోషంగా నా కుటుంబంలో నాకు ఎప్పుడూ ఆనందమే. అతని చేయి తీసుకుని అతనిచ్చిన దస్తావేజు చేతిలో పెట్టింది. అయితే నేను, మీ నుంచి ఓ మాట కోరుకుంటున్నాను. ఇస్తారా?" అంది వసుధ.

"ఏమిటో అడగండి దేవి గారూ"

"ఏమీ లేదు ఈరోజు గుర్తుగా నేను కూడా ఒక నిర్ణయం తీసుకున్నాను. మనకి దగ్గరలో ఉన్న స్కూల్‌లో ఎలిమెంటరీ పిల్లలకు టీచర్‌గా నిన్ననే మాట్లాడి వచ్చాను. వచ్చే ఒకటవ తేదీ నుంచి తరగతులు ఇస్తామన్నారు. పదివేలు ఇస్తారు జీతం. ఆ మొత్తం మనం కట్టుకునే ఇంటి కోసం నేను జమ చేస్తూ ఉంటాను. మీరు సరే అంటే చేరిపోతాను వచ్చే నెలలో".

"తప్పకుండా వెళ్ళండి దేవి గారూ ముందుగా హృదయపూర్వక అభినందనలు" అన్నాడు రామం

తనను అర్థం చేసుకునే భర్త లభిస్తే అంతకంటే ఏమి కావాలి ఇల్లాలికి. ఒకరికొకరు పరస్పర అవగాహనతో సంసార నావను లాహిరి లాహిరిలో జగమే ఊగెనుగా పాడుకుంటూ సాగిపోవడమే అనుకుంది వసుధ. చిరుచీకటి పడుతుండగా అక్కడ నుండి బయలుదేరి సినిమా చూసి, హోటల్‌లో భోజనం చేసి ఇంటికి వెళ్ళి సంతోషంగా దశమ వివాహా వార్షికోత్సవం జరుపుకున్నామన్న సంతోషాన్ని ఆ జంట మనసులో పదిలంగా రాసుకున్నారు.

# ధనలక్ష్మి వరించాలంటే?



మనం ఎంచుకున్న సకారాత్మక లక్ష్యం లేదా గమ్యాన్ని బట్టి మనకు ధన లక్ష్మి దీవెనలు దొరుకుతాయి. గమ్యాన్ని చేరితేనే దానికి తగిన ప్రతిఫలం దక్కుతుంది.

"కృషితో నాస్తి దుర్భిక్షం" అంటాం. కృషి చేసిన వారికి తగిన ఆదాయం లేదా సంపద కలుగుతాయి. అందువల్లనే లక్ష్యానికి, లక్ష్మి దేవికి అవినాభావ సంబంధం ఉంటుంది. దేవతల్లో సంపదను దీవించే బాధ్యత లక్ష్మి దేవికి మాత్రమే ఉంటుంది. మహా విష్ణువు సతిగా లక్ష్మి దేవి సంపద, శ్రేయస్సు, భాగ్యాల అధిష్ఠాన దేవతగా బహుముఖ రూపాల్లో అష్టలక్ష్మలుగా ఆరాధిస్తాం. అవి: ఆదిలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, గజ లక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధనలక్ష్ములు మనందరికీ తగు సంపదలను, ఆశీస్సులను అందజేస్తాయి.

## లక్ష్యాలు 'స్మార్ట్'గా ఉండాలి

మనం ఏర్పరచుకున్న లక్ష్యాలు మాత్రమే మనల్ని సమాజంలో ఉన్నతంగా నిలబెడతాయి. లక్ష్యాలను నిర్ణయించుకోవడం అంత సులభం ఏమీ కాదు. మన శక్తిసామర్థ్యాలు, అందుబాటులో ఉన్న వనరులను బట్టి మన లక్ష్యాలను నిర్ణయించుకోవాలి. సాధారణంగా మన లక్ష్యాలు 'స్మార్ట్'గా ఉండాలని వింటుంటాం. ఎస్‌ఎంఏఆర్‌టి లేదా స్మార్ట్ అనే పదంలోని ప్రతి ఆంగ్ల అక్షరం ఒక అర్థాన్ని ఇస్తుంది. మన లక్ష్యం స్పెసిఫిక్ (ప్రత్యేకమైన), మెజరబుల్ (కొలతలకు వీలు), అచీవబుల్ (సాధించగల), రియలిస్టిక్ (వాస్తవానికి దగ్గర), టైమ్ బౌండ్ (కాల పరిమితి)గా ఉండాలి.

మనం విజయవంతంగా లక్ష్యాలను అధిగమిస్తే అమితానందం, ఉద్వేగం, సాధించాలనే ఆత్మవిశ్వాసం పెరుగుతూ భవిష్యత్తు లక్ష్యాలను సాధించవచ్చనే ధైర్యాన్ని నూరిపోస్తాయి. గమ్యం చేరడానికి మనం ఎంచుకున్న మార్గం సాఫీగా ఉండదని, అనేక అనుకోని మలుపులు, గుంతలు, స్పీడ్ బ్రేక్స్ ఉంటాయని మరువకూడదు. మనం ఎంచుకున్న గమ్యం, ఆ గమ్యం చేరడానికి నడిచే మార్గమే మనకు విజయాన్ని అందిస్తుంది. సామర్థ్యానికి మించిన లక్ష్యాలు మనకు అపజయాన్ని, నిరాశను, అధైర్యాన్ని అందిస్తాయని తెలుసుకోవాలి.

గమ్యం లేకుండా తిరిగే మనిషి తెగిన గాలిపటం వలె గాలి వాటానికి ఏదో ఒక చెట్టు కొమ్మకో, పుట్టకో, గుట్టకో చిక్కుకొని నిరర్థకం అయిపోతుంది.

మన గమ్యం పెద్దదైనా, చిన్నదైనా దానికి తగిన ప్రయత్నం మాత్రం చేయాల్సి ఉంటుందని, అప్పుడే మన వెంట లక్ష్మిదేవత నిలబడుతుందని మరువరాదు.

"విజేతలు ఎవరు విలక్షణ పనులు చేయరని, మనం చేసే పనులనే వారు విలక్షణంగా చూస్తారు" అని గమనించాలి. చెమట కక్కిన వారికి లక్ష్య సిద్ధి, లక్ష్మి దేవత వరిస్తాయి.

నేటి విజయంతో జీవితం ముగియదు. నిత్యం మనం ఎంచుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ జీవితాంతం ప్రతి రోజు విజయం బాటన నడవాల్సిందే. "నిత్య జయారాధనకు రోజుకో కొత్త పువ్వు (కొత్త లక్ష్యం) కావలసిందే". అనునిత్యం సకారాత్మక లక్ష్యాలను ఛేదించుకుంటూ పయనించడమే మన జీవిత విజయ రహస్యం కావాలి. పని చేయకుండా ఫలితం ఆశించకూడదు. లక్ష్యం చేరి లక్ష్మిని పొందాలి.

–డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి

## జోక్స్ కార్నర్

"బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి.. ఎందుకంటారు?" ప్రశ్నించింది, సుబ్బారావు భార్య అతన్ని.

అతనికి కూడా అవగాహన లేదు, కానీ ఆమె ముందు తన అజ్ఞానాన్ని బయట పెట్టడం ఇష్టంలేక "ఆ.. ఏముంది..? మన దేశంలో ఉన్న బంగారం, వెండిని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అందుకే వాటికి ఇక్కడ కొరత రావడంతో వాటి ధరలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి" అన్నాడు.

– కె.లహరి, కరీంనగర్

డ్రిల్లు మాస్టారు: "రామూ, ఇది పరుగుపందెం. వేగంగా పరుగెత్తక నిదానంగా నడుస్తున్నావేమిటి?" అన్నాడు.

రాము: "నిన్న టీచర్ క్లాసులో ఓ నీతి కథ చెప్పి , నిదానమే ప్రధానం అని బోధించారండి.. అందుకే".

– మా. శ్రీ.రాజు, పాల్వంచ

# జాతీయోద్యమంలో తెలుగు సాహిత్యం

“ఈ పత్రికా ప్రకటనలో నా ఉద్దేశాలు రెండు. భాషాభివృద్ధితో దేశాభివృద్ధి. భాషాభివృద్ధికి నేను ఏర్పరచు మార్గం తెలుగుభాషలో మృదువైన ‘సులభశైలితో సలక్షణమైన వచన రచన చేయటం”. ఆధునిక తెలుగు సమాజానికి సంస్కరణ పరంగా, మన మాతృభాష తెలుగుకు సాహితీ పరంగా వైతాళిక ఆద్యులైన కందుకూరి వీరేశలింగం స్వీయ చరిత్రలో వివేకవర్ధని పత్రిక ప్రస్తావనలోని వాక్యాలివి. సనాతన వీర గ్రాంథిక భాషావాద పండిత ప్రకాండుల ఉడుముపట్టు సడలింపచేసి, వారి పరిష్వంగంలో చిక్కి శల్యమవుతున్న మాతృభాష తెలుగుకు జీవం ప్రసాదించటం జీవిత లక్ష్యంగా గిడుగు వెంకటరామమూర్తి, కందుకూరి వీరేశలింగం, గురజాడ వెంకట అప్పారావులు వ్యావహారిక భాషోద్యమానికి ప్రాణప్రతిష్ట చేసారు. చిట్టచివరిగా 1919 ఫిబ్రవరి 28న వీరేశలింగం స్వయంగా వర్తమాన వ్యావహారికాంధ్ర భాషా ప్రవర్తన సమాజం రాజమహేంద్రవరంలో స్థాపించారు. అప్పటికే ఉద్యమానికి సారథ్యం వహిస్తున్న గిడుగు, ఆ సంస్థకు కార్యదర్శిగా వ్యవహరించారు. భారత రాజకీయ రంగంపై మహాత్ముడు అవతరించక ముందే తెలుగునాట నాటి సాంఘిక దుస్థితికి అద్దం పట్టే సాహిత్యం వెల్లివిరిసింది. బ్రిటిష్ పాలనా కాలంలో అంకురించిన జాతీయ భావజాలం క్రమేపీ స్వరాజ్య సాధనా చైతన్య స్ఫూర్తి రగిలించింది. నాటి కవులు సంస్కృత, ఆంగ్ల, బెంగాలీ వాఙ్మయ ప్రభావంతో వివిధ సాహితీ ప్రక్రియలలో రచనలు ప్రారంభించారు. గాంధీజీ ప్రబోధం, గాంధేయ కార్యాచరణ స్వరాజ్య సాధనోత్తేజం కాలానుగుణంగా ప్రతిబింబింపచేసింది. దేశాభిమానం, క్రమేపీ దేశభక్తిని వందేమాతరం ప్రతిధ్వనించింది. నాటి జన సామాన్యాన్ని ఆకట్టుకొనే పాట, నాటకాలు, పత్రికా రచనలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని పారదోలే కార్యదీక్ష, త్యాగశీలత బ్రిటిష్ పాలనను నిరసించే, స్వాతంత్ర్య ఉత్తేజం సమర యోధుల లక్ష్యమైంది. ఉన్నవ లక్ష్మీనారాయణ నవల ‘మాలపల్లి’ సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ వర్గ వ్యత్యాసాలు లేని సమాజాన్ని ఆకాంక్షించింది. ఈ నవలకు పీఠిక రాసిన కాశీనాథుని నాగేశ్వరరావు ‘ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామాన్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని తెనుగు మాటలు, తెనుగుదేశము, తెనుగు హృదయం, తెనుగు సంకల్పం మాలపల్లి నవలకు అనిర్వచనీయమైన ప్రతిభను సమకూర్చాయి” అని ప్రశంసించారు. అక్షరాన్నే ఆయుధంగా మలచుకొని దామరాజు పుండరీకాక్షుడు స్వరాజ్య సోపాన నిలయం నుంచి వెలువరించిన దేశభక్తి గేయాలు, పద్యాలు, నాటకాలు, హరికథలు, బుర్రకథలు తెలుగునాట సంచలనం సృష్టించాయి. జలియన్ వాలాబాగ్ దురాగత మారణకాండ ‘మహాభారతం’ కథలో ఇమిడ్చి పుండరీకాక్షుడు రాసిన పాంచాల పరాభవం, గాంధీ విజయం, కలియుగ ప్రహ్లాద, సంస్కారిణి, స్వరాజ్యసభ రాజకీయ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో మహత్తర పాత్ర నిర్వర్తించింది. గరిమెళ్ళ సత్యనారాయణ ‘మాకొద్దీ తెల్లదొరతనం”, 160 పంక్తుల దేభక్తి గేయం భారతజాతిని ఉర్రూతలూగాంచింది. రాజద్రోహం నేరం ఆపాదించి, బ్రిటిష్ ప్రభుత్వం కఠిన కారాగార వాస శిక్షలు, లాఠీ దెబ్బలు, అమానుష హింసాచర్యలు, నిషేధ ఆజ్ఞలు విధించి గ్రంథాలను తగులబెట్టించింది. విప్లవ సైనిక యోధుడు మంగళ పాండ్యాను బ్రిటిష్ నిరంకుశ ప్రభుత్వం ఉరితీసిన సంఘటనను మద్దూరి అన్నపూర్ణయ్య సంపాదకునిగా చిచ్చులపిడుగు ‘ఏకాంకి’ నాటిక బ్రిటిష్ ప్రభుత్వానికి ఆగ్రహ క్రోధాన్ని జ్వలింపచేసింది. చిలకమర్తి లక్ష్మీనరసింహం “భరత ఖండంబు చక్కటి పాడియావు” పద్యంలో బ్రిటిష్ పాలకులపై అస్త్రం సంధించారు. “హిందుస్థానం మా దేశం” అంటూ వానమామలై వరదాచార్యులు నినదించారు. వేలూరి శివరామశాస్త్రి ‘ఓబయ్య’ నవల గాంధీ ఉద్యమాన్ని ప్రతిబింబించింది. మహీధర రామమోహన్‌రావు ‘కొల్లాయి గట్టితేనేమీ” వంటి రచనలు జాతీయోద్యమ పోరాట కాలం నాటి అనుభవాలే. శ్రీపాద కృష్ణమూర్తి రాసిన గాంధీ విజయ ధ్వజ నాటకం, వేదాంతకవి రచన ‘విశ్వ స్వరాజ్యం’, అబ్బరాజు రంగారావు రాసిన స్వాతంత్ర్య సమరం, వేదాంత కవి ‘తెలుగుతల్లి’ దామరాజు రామానుజరావు నాటకం ‘స్వరాజ్య రథం’ ఎన్నో నాటకాలు అజ్ఞాత రచనలు జాతీయోద్యమాన్ని, తెలుగునాట స్వాతంత్ర్య పోరాటాన్ని పదునెక్కించాయి.



జాతీయోద్యమ కాలంలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను తెలుగునాట కవులు, రచయితలు దేశభక్తి ప్రపూరితమైన జాతీయ గీతాలతో స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరి అందించారు. రచనలతో ఆగకుండా, ఎందరో రచయితలు సమరాగ్నిలో విదేశీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించి పోరాట చరిత్ర సృష్టించారు. ఎటువంటి గుర్తింపును నోచుకోకుండా, స్వాతంత్ర్యానంతరం నిరుపేదలుగా, నిరాశ్రయులుగా తనువులు చాలించారు.

తెలుగును ప్రస్తుతం మనం ఆదరించుకోగలిగితే, భవిష్యతరాలకు కనీసం ఆనాటి మహనీయులకు కృతజ్ఞతా పూర్వకంగా తల వంచుకొనే ఆదర్శ విలువలను అందించగలుగుతాం.

- యర్రమిల్లి

# ఆరోగ్యానికి వరం ఇంట్లో పచ్చదనం

ఒకప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా చెట్లు కనిపించేవి. పట్టణాలు, నగరాలు పెరిగిపోయిన తరువాత బహుళ అంతస్తుల భవనాలు ఎక్కువయ్యాయి. ఎక్కడ పడితే అక్కడ చెట్లను పెంచడానికి స్థలం దొరకడం లేదు. ఆ కారణంగా ఇళ్ళల్లో సైతం కుండీలలో పెంచుకునే మొక్కల పట్ల అందరూ ఆసక్తి చూపిస్తున్నారు. వీటిని ఇండోర్ ప్లాంట్స్ (గృహావరణ మొక్కలు) అంటారు. ఇంటి లోపల, కార్యాలయాల్లో, ఏదైనా మూసివేసిన గదులలో పెంచగల మొక్కలను ఇండోర్ ప్లాంట్స్ అంటారు. మనిషి నివసించే ఇంటి లోపల పెంచడానికి అనుకూలమైన, తక్కువ కాంతి, తక్కువ సంరక్షణతో పెరుగుతాయనే గుణాలు ఉన్న మొక్కలను ఇండోర్ ప్లాంట్స్ అంటారు. నియంత్రిత ఉష్ణోగ్రత, తక్కువ నీటి అవసరంతో కూడా బాగా పెరుగుతాయి. ఇంటి వాతావరణాన్ని శుభ్రంగా, సౌందర్యవంతంగా మార్చడంలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయి. వీటిని ఇంటి ఆవరణలో పెంచే మొక్కలు, ఇంటిలో పెంచే మొక్కలు అని కూడా పిలుస్తారు.

## చరిత్ర

ఇండోర్ ప్లాంట్స్‌కు చాలా ప్రాచీనమైన చరిత్ర ఉంది. పలు నాగరికతల్లో వీటి ప్రస్తావన ఉంది. ఈజిప్టు శవపేటికల్లో, గోడల చిత్రాల్లో ఇండోర్ ప్లాంట్స్ ఉన్నట్టు ఆధారాలు దొరికాయి. లోటస్, పాపిరస్, ఆలివ్ మొక్కలను ఇళ్లల్లో, దేవాలయాల్లో పెంచేవారు. ప్రాచీన చైనాకు చెందిన షాంగ్, జౌ రాజవంశాలవారు మరుగుజ్జు మొక్కలు బోన్సాయ్ కళను అభివృద్ధి చేసి వాటిని ఇండోర్ ప్లాంట్స్‌గా పెంచారు. ప్రాచీన రోమ్‌లో గ్రీస్‌కు చెందిన ధనిక రోమన్లు పెరిస్టైల్ తోటలు (ఇంటి మధ్యలో ఓపెన్ కోర్ట్ యార్డ్)లో పాటెడ్ సిట్రస్ ట్రీస్, రోజ్ పొదలు, ఐవీ వంటి మొక్కలు పెంచేవారు. శీతాకాలంలో వీటిని ఇండోర్‌కి తరలించేవారు. మధ్య యుగంలో యూరోప్‌లో మఠాలు, కోటల్లో హెర్బ్ గార్డెన్స్ ఇండోర్లో ఉండేవి. అరబ్, పర్షియన్ నాగరికతల్లో కూడా కోర్ట్‌యార్డ్ ఇండోర్ గార్డెన్స్‌ను ఫ్యాషన్‌గా భావించేవారు. రినైసాన్స్ ఎక్స్‌ప్లొరేషన్ యుగంలో అమెరికా, ఆసియా నుంచి ఐరోపాకు



ట్రాపికల్ మొక్కలు రావడం మొదలైంది. ధనిక యూరోపియన్లు ఒరంజెరీ అనే పేరుతో సిట్రస్ ట్రీల కోసం ప్రత్యేక గాజు గదులు కట్టించుకునేవారు. ఇది ఆధునిక గ్రీన్ హౌస్‌కి మూలం, మినీ గ్రీన్ హౌస్ లాంటి గాజు బాక్స్ కనుగొన్న తర్వాత ట్రాపికల్ మొక్కలు ఎక్కువగా ఇంగ్లండ్‌కి రావడం మొదలైంది. పామ్, ఫెర్న్లు, ఆస్పిడిస్ట్రా, రబ్బర్ ప్లాంట్, కెంటియా పామ్ వంటి ఇండోర్ ప్లాంట్స్ డ్రాయింగ్ రూమ్స్ లో చాలా పాపులర్. ఇండోర్ ప్లాంట్స్ పెంచడం 5000 యేళ్లకు పైగా చరిత్ర ఉన్నప్పటికీ, నేటి రూపంలో (ట్రాపికల్ హౌస్ ప్లాంట్స్) విక్టోరియన్ యుగంలోనే వేగవంతమైంది. 2010 తర్వాత మిలేనియల్స్ వల్ల 'అర్బన్ జంగిల్' లుక్ ట్రెండ్ వచ్చేసింది. ఫిడిల్ లీఫ్ ఫిగ్, మాన్‌స్టర్, పైలియా, కాలతియా వంటి మొక్కలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఇండోర్ ప్లాంట్స్ కేవలం అందం మాత్రమే కాదు. మానసిక ఆరోగ్యం, ఎయిర్ క్వాలిటీ, బయోఫిలియా డిజైన్ కోసం కూడా పెంచుతున్నారు. 1980లలో నాసా నిర్వహించిన అధ్యయనంలో ఇండోర్ మొక్కలు గాలిలోని హానికరమైన రసాయనాలను (ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటివి) తొలగించి గాలిని శుభ్రపరుస్తాయని కనుగొన్నారు. ప్రకృతితో మనిషికి ఉన్న సహజ సంబంధాన్ని పెంచే ఈ డిజైన్ ట్రెండ్, ఇండోర్ మొక్కలు ఇంటి లోపల ఉంచడం ఇప్పుడు సర్వసాధారణమైంది. ఇవి ఒత్తిడిని తగ్గించి, ఉత్పాదకతను పెంచుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

## ఇండోర్ ప్లాంట్స్ పట్ల ఆసక్తి

పెద్ద పెద్ద పట్టణాలు, నగరాల్లో బహుళ అంతస్తుల భవనాల్లో నివసించేవారు ఇండోర్‌ప్లాంట్స్ అంటే బాగా ఇష్ట పడుతున్నారు. వేడు గాలి కాలుష్యం పెరిగిపోయింది. దాన్ని నివారించడానికి, పచ్చదనంతో గృహశోభను పెంచడానికి, తక్కువ ఖర్చుతో ఆరోగ్యం పొందడానికి కొందరు, వాస్తును నమ్మేవారు మరికొందరు ఇష్టమైన మొక్కలను పెంచుతున్నారు. మొక్కలు ప్రకృతి ప్రసాదించిన వరం అనేకమంది మొక్కలను పెంచేందుకు ఇష్టపడ తారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మొక్కలను పెంచడమే కాదు పంచడం కూడా ట్రెండ్‌గా మారింది. ఒకప్పుడు పెళ్లి, ఇతర వేడుకలకు వెళ్ళినప్పుడు, సన్మాన, సత్కారాలు చేసినప్పుడు దుస్తులు, ఇతర బహుమతులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మొక్కలను బహుమతిగా అందజేస్తున్నారు. ఇలా వివిధ రకాల మొక్కలను బహుమతిగా అందజేస్తూ ప్రకృతిపై తమకున్న మక్కువను తెలియజేస్తున్నారు. సౌందర్య, ఆచరణాత్మక ప్రయోజనాల కోసం ఇంటి లోపల అలంకార మొక్కలను పెంచుతున్నారు. ఈ మొక్కలు సాధారణంగా ఇళ్ళతో పాటు వివిధ కార్యాలయాల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

ఇండోర్ ప్లాంట్స్‌లో ఆక్సిజన్ అందించేవి హాటతియా,

కాక్టస్, లక్కీ బాంబు స్టిక్స్, మనీ ప్లాంట్స్, బోన్సాయి, ఫ్లొటర్స్, లక్కీ కమల్, సిర్క్యులాంట్స్, లిమిఫోలియా, వాస్తు మొక్కలు, సంసివేరియా, టెర్రరియం డిజైన్స్ ఇలా అనేక రకాల మొక్కలుగా లభిస్తాయి. ఇండోర్ ప్లాంట్స్‌లో మొత్తం 200కు పైగా రకాలు ఉన్నప్పటికీ పెద్ద నగరాలలో మాత్రమే ఎక్కువ రకాలు లభిస్తాయి. థాయిలాండ్, జపాన్, చైనా ఇలా వివిధ దేశాలు నుంచి అదేవిధంగా ఎడారి ప్రాంతంలో లభించే కాక్టస్ మొక్కలను సైతం మనదేశానికి దిగుమతి అవుతున్నాయి. మొక్కను బట్టి ధర ఉంటుంది.

## భారతీయులు ఇష్టపడుతున్న ఇండోర్ ప్లాంట్స్

**స్నేక్ ప్లాంట్:** దీన్ని అత్తగారి నాలుక అని కూడా పిలుస్తారు. రాత్రి పూట కూడా ఆక్సిజన్ విడుదల చేయడం దీని ప్రత్యేకత. ఇది తక్కువ నీటితో పెరుగుతుంది. గదిలో ఆక్సిజన్‌ను ఎక్కువగా విడుదల చేస్తుంది. అందువల్ల బెడ్ రూమ్‌లో కూడా ఈ మొక్కను పెట్టుకోవచ్చు.



**స్పైడర్ ప్లాంట్:** ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. దీనివల్ల పిల్లలు, పెంపుడు జంతువులకు కూడా సురక్షితం. పీస్ లిల్లీ తక్కువ సూర్య కాంతి సరిపోతుంది. గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.

**మనీ ప్లాంట్:** దీన్నే పచిరా అక్వాటికా అని అంటారు. ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం వల్ల సంపదలో వృద్ధి ఉంటుందని చాలా మంది విశ్వసిస్తారు. ఈ రోజుల్లో చాలా మంది ఇళ్లలో దీనిని పెంచుకుంటున్నారు. వాస్తుశాస్త్రం ప్రకారం ఇది దాని పేరుకు తగినట్లుగానే సంపద, అదృష్టాన్ని తీసుకువస్తుందని నమ్ముతారు. ఈ మొక్క ప్రతికూల శక్తి, ఆందోళన స్థాయిలను తగ్గించడంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

**అలోవేరా:** దీన్ని కలబంద అని పిలుస్తారు. ఇది పలురకాల ఔషధ గుణాలను కలిగి వుంటుంది. చర్మానికి, చిన్న గాయాలకు ఉపయోగపడే జెల్ అందిస్తుంది. తక్కువ నీటితో పెరుగుతుంది. కార్బన్‌డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్‌ను పీల్చుకుంటుంది. తేలికపాటి ఎండ. కొద్దిపాటి నీళ్లతో దీన్ని చాలా సులభంగా పెంచుకోవచ్చు.

**పీస్ లిల్లీ:** తెల్లటి పూలతో ఎంతో అందంగా కనిపించే ఈ మొక్క గాలిలో ఉండే కొన్ని విష రసాయనాలను శుద్ధి చేస్తుంది. గాలిలోని విషపదార్థాలను తగ్గిస్తుంది. తక్కువ కాంతికి కూడా చక్కగా పెరుగుతుంది.

**బ్యాంబూ ప్లాంట్:** బటర్ పామ్, అరేకా పామ్ అని పిలిచే ఈ వెదురు మొక్క భారతదేశంలోని గాలిని శుద్ధి చేసే అత్యుత్తమ మొక్కలలో ఒకటి. ఇది గాలి శుద్ధీకరణకు మించిన అదనపు ప్రయోజనంగా సహజ హ్యూమిడి ఫైయర్ కూడా. ఈ మొక్క, ఫెంగ్‌షూయి ప్రకారం అదృష్టం తీసుకొస్తుందని నమ్ముతారు. దీని పెంపకంలో నీళ్లు పోయడం తప్ప ప్రత్యేక శ్రద్ధ అవసరం లేదు.

## ఉపయోగాలు

ఇండోర్ ప్లాంట్స్ (గృహావరణ మొక్కలు) మన ఇంటి వాతావరణాన్ని అందంగా మార్చడమే కాదు, ఆరోగ్యం, మానసిక శాంతి, గాలి నాణ్యత వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. అందుకే వీటిని పెంచడంలో అందరూ ఆసక్తి చూపిస్తున్నారు. స్నేక్ ప్లాంట్, అరేకా పామ్, మనీ ప్లాంట్, స్పైడర్ ప్లాంట్ ఇత్యాది కొన్ని మొక్కలు ఇంటి లోపల ఉండే హానికర గ్యాస్‌లు, బెంజీన్, ఫార్మాల్డిహైడ్, కార్బన్ మోనాక్సైడ్‌ను శోషించి గాలి పరిశుభ్రం చేస్తాయి. ఇండోర్ ప్లాంట్స్ ఫోటోసింథసిస్ ద్వారా ఆక్సిజన్ విడుదల చేసి ఇంటి గాలి తాజాగా ఉంచుతాయి. స్నేక్ ప్లాంట్, అలోవెరా వంటి కొన్ని మొక్కలు రాత్రి కూడా ఆక్సిజన్ విడుదల చేస్తాయి.

మొక్కలు తమ ఆకుల ద్వారా నీటిని ఆవిరి రూపంలో విడుదల చేస్తాయి. దీంతో ఇంటి లోపల తేమ పెరిగి చర్మం ఎండిపోవడం, దగ్గు, అలర్జీల వంటి సమస్యలు తగ్గుతాయి. ఇండోర్‌ంట్స్ మనసుకు ప్రశాంతత చేకూరుస్తాయి. మొక్కలను చూసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇంటి వాతావరణం సానుకూలంగా మారి మనసుకు ఆనందాన్ని ఇస్తుంది. ఇంటి గదులలో సహజమైన అందాన్ని పెంచుతాయి. చిన్న ప్లాంట్లు లివింగ్ రూమ్, బెడ్‌రూమ్, కిచెన్, వర్క్ డెస్క్ వంటి చోట్ల అద్భుతంగా కనిపిస్తాయి. మొక్కలను క్రమం తప్పకుండా నీరు పోయడం, సంరక్షణ చేసుకోవడం వల్ల శ్రద్ధ, క్రమశిక్షణ పెరుగుతుంది. గృహాలు, కార్యాలయాలు, విద్యాలయాలలో ఇండోర్ ప్లాంట్స్ ఉంచితే ఏకాగ్రత పెరిగి పనితీరు మెరుగవుతుంది. అలోవెరా, పుదీనా, లావెండర్, రోజ్మేరీ వంటి కొన్ని మొక్కలు సహజ సువాసననిచ్చి చెడు వాసనల నివారణకు దోహదపడతాయి. డైనింగ్ రూంలో సున్నితంగా, శుభ్రంగా కనిపించే ప్లాంట్లు మంచివి. బెడ్ రూమ్‌లో రాత్రిపూట ఆక్సిజన్ విడుదల చేసే మొక్కలు ఉత్తమం. స్నేక్ ప్లాంట్ రాత్రిపూట ఆక్సిజన్‌ను ఇస్తుంది. లావెండర్ సువాసన నిద్ర మెరుగుపడుతుంది.

కిచెన్ వేడి, తేమ ఎక్కువగా ఉంటాయి. చిన్న ప్లాంట్లు మంచివి. హాల్, లివింగ్ రూమ్‌లలో ఎక్కువ మంది ఉండటం వల్ల గాలిశుద్ధి, అందం రెండూ ముఖ్యం. ఇటువంటి ప్రదేశాలలో అరేకా పాం, స్నేక్‌ప్లాంట్, పోథోస్, పీస్ లిల్లీ, రబ్బర్ ప్లాంట్ ఇత్యాది రకాలు పెంచుకోవచ్చు.

– షేక్ అబ్దుల్ హకీం జాని

వాస్తువార్త
వాస్తు విద్వాన్ సాయిశ్రీ
డా॥ దంతూరి పండరినాథ్
సెల్స్: 9885446501/9885449458

# కోణ దృగ్వేధ అంటే ఏమిటి?

**కె.సుధాకర్, కొత్తకోట**

**ప్రశ్న: 'కోణ దృగ్వేధ' గురించి తెలియజేయగలరు.**

**జవాబు:** కోణవేధ అనేక రకాలు. వాటిలో 'కోణదృగ్వేధ' ఒకటి. ఒక క్షేత్రంలో–

1) పూర్తిగా ఒక మూలకు గృహ నిర్మాణం గావించినట్లయితే ఈ వేధ దోషం కలుగుతుంది. నైరుతి మూలలో గృహ నిర్మాణం గావించటం శాస్త్ర సమ్మతం అనే అభిప్రాయం సరైనదే! పశ్చిమ, దక్షిణ హద్దులగోడలనానుకొని



నైరుతి మూలలో ఉప గృహం నిర్మించవచ్చు.

కానీ ప్రధాన గృహానికి అలా కాదు. కనీసం మనిషి నడవటానికి కావలసినంత ఖాళీ స్థలం వదిలిన తర్వాతనే ప్రధాన గృహ నిర్మాణం గావించవలసి ఉంటుంది. అలాగాక, నైరుతి సరిహద్దుల మీద ప్రధాన గృహ నిర్మాణం వలన 'కోణదృగ్వేధ' దోషం కలుగుతుంది.

2) ఇతరుల గృహం గోడమూలలకు తమ గృహ ద్వారాన్ని లేదా ఆవరణ ద్వారాన్ని(గేటుని) నిర్మించడం వలన కూడ ఈ దోషం కలుగుతుంది. తమ గోడలను ప్రత్యేకంగా కట్టుకొని వాటికి మూల నుండి కొంత భాగం (కనీసం ఒక అడుగు) గోడ పెట్టి అక్కడ ద్వారం/గేటుని ఏర్పాటు చేసుకోవాలి.

3) గృహం మూల భాగాలలో, మూల లేకుండా గోడకు చేర్చి ద్వారాలను ఏర్పాటు చేసుకోవటం వలన కూడా ఈ దోషమేర్పడుతుంది. తూర్పు ఈశాన్యం, ఉత్తర ఈశాన్యం, పశ్చిమ వాయువ్యం, దక్షిణ ఆగ్నేయ మూలలో ద్వార ప్రతిష్ఠ వలన ఈ దోషం కలగదు. కానీ దానికి వాస్తు శాస్త్ర ఆమోదగ్యమైన పద్ధతులున్నాయి. ఆ మూలను జేర్చి (మాత్రం గోడ– మూలమొత్త లేకుండా) ద్వార ప్రతిష్ఠ గావించకూడదు. కనీసం మూల నుండి ఆరు అంగుళాల వరకు గోడ కట్టి అక్కడ ద్వారాలు పెట్టవచ్చు.

శ్లో॥ కోణవేధే భవే ద్వ్యాధిర్ధిన నాశో దిభీతిదిమ్ ।

కోణదృగ్వేధా దోషం వ్యాధి, ధననాశనం, అపమృత్యు భయం, శత్రువుల చేత ఓటమిని కలుగజేస్తుందని శాస్త్ర వచనం. పైన చెప్పిన సమస్యలు పునరావృతం అవుతుంటే 'కోణదృగ్వేధ' దోషం ఉందేమోనని ఒకసారి గృహం వాస్తుని పరిశీలించుకోవాలి. అలాంటి దోషం దానిని సరిచేసుకోవటం వలన శీఘ్రమే మంచి ఫలితాలు పొందవచ్చు.

## ఏ ప్లాట్ తీసుకోవాలి?

**సి.ప్రతాప్, హైదరాబాద్**

**ప్రశ్న: నేను తీసుకోవాలని అనుకుంటున్న ఫ్లాట్ వివరాలు పంపిస్తున్నాను. అవి తూర్పు, పడమర ముఖ ద్వారంగా కడుతున్నారు. నేను ఏ ఫ్లాట్ తీసుకుంటే బాగుంటుంది?**

**జవాబు:** ఒక అంతస్తులో ఏడు ఫ్లాట్లు.. అలా ఐదు అంతస్తుల వరకు 35 ఫ్లాట్లు కడుతున్నారు. ఇటువంటి సందేహాలను తీర్చుకోవటానికి చాలా సమయం పడుతుంది. వ్యక్తగతంగా సైటు చూడవలసి రావచ్చు. అందువల్ల మీరు వ్యక్తిగతంగా కలవండి. లేదా క్షేత్రాన్ని ప్రత్యకంగా చూపించి నిర్ణయం తీసుకుంటే మంచిది. ■

వాస్తు విద్వాన్ డా॥ దంతూరి పండరినాథ్ పాఠకుల సమస్యలకు ఆదివారం 'వాస్తువార్త'లో సమాధానాలిస్తారు. ఈ కింది కూపన్ జతచేసి సమస్యలు పంపవలసిన చిరునామా:
సాయిశ్రీ వాస్తు కన్సల్టెన్సీ, 3-2-4, కింగ్స్‌వే, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-3

వాస్తువార్త

పూర్తి పేరు : ............................................
పుట్టిన తేది : ..........................................
జన్మ నక్షత్రం: ................తల్లి పేరు: ...............
చిరునామా:..................................................

– తాబేలు తన అవయవాలను లోపలికి ముడుచుకున్నట్లు యోగి తన ఇంద్రియాలను విషయాల నుండి ఎప్పుడు మరలించుకొంటాడో అప్పుడు అతని జ్ఞానం స్థిరమవుతుంది.

# పండువెన్నెల్లో సీతారామ కల్యాణం

"దేవుడి పెళ్ళికి ఊరంతా పెద్దలే" అన్నది ఒక తెలుగు సామెత. భారతీయులకు ముఖ్యంగా తెలుగు వారికి ఆరాధ్య దైవం జగదభిరామునికి భూజాత సీతాదేవితో జరిగే కల్యాణానికి ఊరంతా వేదిక. ప్రతి లోగిలి కల్యాణ మండపం. ప్రతి ఇంటా కళ్యాణమే! ప్రతి ఒక్కరూ కన్యాదాతలే! పెళ్లి పెద్దలే! నగరమంతా విందు వినోదాలే!

మన దేశంలో మరెక్కడా జరగని విధంగా శ్రీరామనవమి ఉత్సవాలు తెలుగు రాష్ట్రాలలో రంగరంగ వైభవంగా మూడు నుండి తొమ్మిది రోజుల పాటు నిర్వహించేవారు.

వాడవాడలా తాటాకు పందిళ్లు, ప్రతి ఒక్కరినీ భక్తి సముద్రంలో తెలియాడేలా చేసే పాటలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, పురాణ శ్రవణాలు, సాంఘీక, పౌరాణిక, చారిత్రక నాటకాలు ఇలా ఎన్నో..! ఎన్నెన్నో! ఊరు ఊరంతా కల్యాణ శోభను సంతరించుకొని శోభాయమానంగా మెరిసిపోయేది.

కాలక్రమంలో నెలకొన్న వివిధ మార్పులు శ్రీరామ నవమి వేడుకులలో కూడా చోటు చేసుకొన్నాయి. తొమ్మిది రోజుల ఉత్సవాలు ఒకటి నుంచి మూడు రోజులకు కుంచించుకొనిపోయాయి. అయినా శ్రీరామ నవమి వైభోగమే వైభోగం అని చెప్పాలి.

తూర్పు, పడమర, ఉత్తర భారత దేశంలో శ్రీ వినాయక మరియు శ్రీ దేవీ నవరాత్రులను పెద్ద పెద్ద సుందర రమణీయ మూర్తులను పందిళ్ళలో అమర్చి భక్తిశ్రద్ధలతో నవరాత్రులు జరుపుకొంటారు. చివరి రోజున చేసే నిమజ్జనంలో కూడా అంతే ఉత్సాహం చూపుతారు.

నిమజ్జనం అన్నమాట వినపడని శ్రీరామ నవమి సంబరాలలో



ఆద్యంతం భూమండలానికి రామరాజ్యం అన్న పేరు వచ్చేలా జనరంజకంగా పాలించిన పట్టాభిరాముని పట్ల గల భక్తి భావమే ప్రస్ఫుటంగా కనపడుతుంది.

## శ్రీరామ నవమి

మన పంచాంగం ప్రకారం నెలకు రెండు చొప్పున సంవత్సరానికి ఇరవై నాలుగుసార్లు నవమి తిథి వస్తుంది. కానీ ఒక్క వసంత ఋతువులో చైత్ర మాసంలో వచ్చే శుద్ధ నవమిని మాత్రమే శ్రీరామ నవమి అని పిలుస్తారు. కారణం.. లోకాభిరామునిగా అవతార పురుషుడు జన్మించినది చైత్ర శుద్ధ నవమినాడు, కర్కాటక లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో పునర్వసు నక్షత్రంలో. మధ్యాహ్నం పన్నెండు గంటలకు అని మన పురాణాలు తెలుపుతున్నాయి.

ఆడిన మాట తప్పనివాడు, సకల గుణాభిరాముడు చిన్నతనం నుండి తల్లితండ్రులు, గురువులు, తోడబుట్టిన వారి పట్ల గౌరవమర్యాదలు, భక్తిశ్రద్ధలు, ప్రేమాభిమానాలు చూపుతూ ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్ర గురువాజ్ఞ మేరకు జనక మహారాజు పేర్కొన్న స్వయంవర నిబంధన అయిన శివ ధనుర్భంగం గావించి జానకీ దేవిని వివాహం చేసుకొన్నది కూడా చైత్ర శుద్ధ నవమి నాడు అని అంటారు.

తండ్రి మాటను గౌరవించి పినతల్లి ఆనతి తలదాల్చి పదునాలుగు సంవత్సరాల వనవాసాన్ని స్వీకరించారు. లంకాధీశుడు రావణాబ్రహ్మ సోదరికి జరిగిన పరాభవాన్ని సహించలేక వైదేహిని అపహరించుకొనిపోయాడు. వానర సేన సహకారంతో సేతువు నిర్మించి రాక్షస సంహారం చేసి కోదండరాముడు అయోధ్య చేరుకొని పట్టాభిషిక్తులైనది కూడా చైత్ర శుద్ధ నవమి నాడు అని చెబుతారు.

అనేక ఆలయాలలో శ్రీరామ పట్టాభిషేకం కూడా ఘనంగా నిర్వహిస్తారు. ఇన్ని శుభ సంఘటనలకు కారణమైన చైత్ర శుద్ధ నవమి దశరథ రాముని పేరిట శ్రీరామ నవమిగా సత్కరించబడినది.

## సీతారాముల కల్యాణం

శ్రీరామ నవమి అనగానే తెలుగువారి మదిలో మెదిలేది భద్రాచలం. కొన్ని వందల సంవత్సరాలుగా నవమి బ్రహ్మోత్సవాలకు కేంద్రం ఈ పుణ్య తీర్థ క్షేత్రం.

**వామాంకస్థిత జానకీ పరిలసత్ కోదండ దండం కరే**

ఈ ధ్యాన శ్లోకం విన్నా పఠించినా మనసు మంత్రం వేసినట్లు తెలియకుండానే పావన గోదావరి తీరంలో భద్రాచల పుణ్య క్షేత్రంలో విహరిస్తుంది. రామ తారక మంత్రం ప్రభావం అంత గొప్పది. భద్రుని తపః ఫలితం, పోకల దమ్మక్క దీక్ష. కంచర్ల గోపన్న (భక్త రామదాసు) భక్తికి, ఆర్తికి నిలయం భద్రాచలం.

ప్రతి సంవత్సరం ఉగాది నాడు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. నవమి నాడు ఎదురుకోలు, కళ్యాణం లక్షలాది భక్తుల సమక్షంలో రంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మరునాడు శ్రీరామ పట్టాభిషేకం కూడా అంతే వైభవంగా జరుపుతారు. గతంలో లబ్ధప్రతిష్టులైన ప్రసంగీకులు, పురాణ ఇతిహాసాల గురించి పరిపూర్ణ అవగాహన కలిగినవారు రేడియోలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ వైభోగం గురించి అద్భుతమైన రీతిలో వివరించేవారు.

ప్రజలు వింటూ అదే సమయానికి తమ గృహాలలోసీతారాముల కళ్యాణం జరుపుకునేవారు అంటే నమ్మి తీరాలి. నేటికీ తెలుగు ప్రజలు దరిదాపుగా అన్ని ప్రదేశాలలో భద్రాద్రి కళ్యాణాన్నే ప్రమాణంగా తీసుకొంటారు. తమ ప్రాంతాలలో, ఇండ్లలో శ్రీరామ కల్యాణాన్ని జరుపుకొంటారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అనేక రామాలయాలలో శ్రీరామ చంద్రుడు భద్రాద్రి రామునిగా కొలువు తీరి దర్శనం ఇవ్వడం దీనికి ఒక ఉదాహరణ. వెన్నెల్లో రామయ్య కళ్యాణం రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీరామ నవమి ఉత్సవాలను అధికారికంగా ఒంటిమిట్టలో నిర్వహించాలని నిర్ణయించారు. పురాణ కాలంలో ఏకశిలా నగరంగా పేర్కొన్న ఒంటిమిట్ట ఎంతో విశేష పౌరాణిక, చరిత్రకు ప్రసిద్ధి.

వనవాసంలో కిష్కింద చేరడానికి చాలా కాలానికి ముందు జాంబవంతుడు ఏకశిల మీద శ్రీ సీతా లక్ష్మణ రామచంద్రుల రూపాలను మలిచి ప్రతిష్ఠించారు అని తెలుపుతుంది క్షేత్ర గాథ. అన్ని వైష్ణవ క్షేత్రాలలో సముచిత స్థానం గల శ్రీ ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. కారణం అప్పటికి రామలక్ష్మణులు కిష్కింద చేరకపోవడమేనని అంటారు.

మిగిలిన క్షేత్రాలలో మాదిరి ఒంటిమిట్టలో నవమినాడు కల్యాణం నిర్వహించరు. క్షీర సాగర మథనంలో శ్రీ మహాలక్ష్మితో పాటు ఉద్భవించిన చంద్రుడు సోదరి అంశ అయిన సీతాదేవి కళ్యాణం పట్టపగలు జరగడంతో వీక్షించలేక పోతున్నాను అని ఆవేదన వ్యక్తం చేసాడట.

అతనికి కల్యాణ వీక్షణ భాగ్యాన్ని అందించడానికి పౌర్ణమి రోజు రాత్రి నిండు వెన్నెలలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా మిగిలిన క్షేత్రాలలో ఈ నెల ఇరవై ఆరున నిర్వహించే శ్రీరామనవమి కళ్యాణం ఒంటిమిట్టలో జరగదు. ఇరవై ఏడు నుండి తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాలను ఆరంభించి ఏప్రిల్ ఒకటిన పౌర్ణమినాడు కళ్యాణం పండు వెన్నెలలో జరుపుతారు.



పదహారవ శతాబ్దంలో విజయ నగర రాజుల కాలంలో నిర్మించిన ఆలయం రమణీయ శిల్పాలకు నిలయం. కడప పట్టణానికి పాతిక కిలోమీటర్ల దూరంలో ఒంటిమిట్ట ఆలయం తిరుపతి వెళ్లే ప్రధాన రహదారి మీద కనపడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని మరో చరిత్ర ప్రసిద్ధి చెందిన శ్రీరామ క్షేత్రం విజయనగరం పట్టణానికి సమీపంలోని రామతీర్థం.



## రామ ప్రసాదం వడపప్పు పానకం

శ్రీరామ నవమి ఎక్కడ జరిగినా రామ ప్రసాదం మాత్రం వడపప్పు, పానకమే. శ్రీరామునికి పానకం అంటే ప్రీతి అంటారు. శీతాకాలం ముగిసి ఎండలు పెరిగే కాలంలో మిట్టమధ్యాహ్నం జరుగుతుంది శ్రీరామ కల్యాణం. తీవ్రమైన ఎండ వేడి, ఉక్కపోత, వివాహ ఏర్పాట్లు అన్నీ భక్తులను అలసటకు గురి చేస్తాయి. నీరసం నుండి తొందరగా తేరుకోడానికి తగిన పానీయం. పానకం. బెల్లం,యాలకుల పొడి, మిరియాల ఘాటు, అల్లపు రసంతో చేసిన దివ్య ఔషధం పానకం. పరిమిత పరిమాణంలో స్వీకరిస్తే కావలసిన ఫలితాన్ని పొందగలరు.

పానకానికి తోడుగా తొందరగా జీర్ణమయ్యే నానబెట్టిన పెసరపప్పు, తురిమిన కొబ్బరి, ఉప్పు అదనపు శక్తిని అందిస్తాయి. ఎండ వేడి నుండి కావలసిన ఉపశమనాన్ని అందిస్తాయి. హిందూ ఆచార వ్యవహారా లను రూపొందించిన మన పెద్దల ముందుచూపు అభినందనీయం. కొన్ని క్షేత్రాలలో పల్లకీలో లేదా రథంలో నిత్య నవ దంపతులను సపరివారంగా ఊరేగించడం అదనపు ఆకర్షణ. ఇలా ఎన్నో విశేషాల, పురాణ గాథల, చారిత్రక సంఘటనల సమాహారం శ్రీరామ నవమి. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం శ్రీరామ చంద్రమూర్తి కల్యాణం లోక కళ్యాణం.

శ్రీరామ రక్షా సర్వ జగద్రక్ష.

– ఇలపావులూరి వెంకటేశ్వర్లు

# కాలంతో నడిచే కథలు



డా. లక్ష్మీరాఘవ, కథాసంపుటి 'మలుపు'లో 27 కథలున్నాయి. ప్రతీ కథలో ఒక జీవిత సమస్య, సంతృప్తికరమైన పరిష్కారం రచయిత్రి కథారూపంలో చూపించారు. దైనందిన జీవితంలో స్వచ్ఛమైన హృదయాలకు సహజంగా ఎదురయ్యే సమస్యలను వివేకం, విజ్ఞత, నిజాయితీతో పరిష్కరించుకోవటం ఈ సంపుటిలో స్పష్టమవుతుంది. కుటుంబాలలో సాంకేతికత తెస్తున్న మార్పులు, పాత తరం విలువలను రచయిత్రి గుర్తు చేస్తారు.

'ప్రాధాన్యత' కథలో పదేళ్లు అమెరికాలో వున్న కొడుకుకు అక్కడే ఉండాలని అనిపిస్తే; అరవై ఏళ్ల పైన ఇండియాలో ఉన్న తల్లిదండ్రులకు ఇక్కడే బాగుంటుందని అనిపించడంలో తప్పేమిటి? అని ఒక తండ్రి ప్రశ్నిస్తాడు. జీవితంలో కొన్ని మలుపులను కాలమే నిర్ణయించాలి అంటారు తొలి కథ 'మలుపు' ముగింపులో. ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యమే జీవితాన్ని నిలబెట్టే ఆయుధమనే సందేశం 'ఆయుధం' అందిస్తుంది. సంతృప్తి జీతం/ఉద్యోగ హోదాలో కాదు.. మనం విలువైనదిగా భావించే పనిలో ఉందని టెక్నాలజీ ప్రపంచంలో పేకేజీల కోసం పరుగులు తీసే యువతను 'లాగిన్ అవుట్' హెచ్చరిస్తుంది. 'సినెస్థీషియా' ప్రత్యేక శక్తిని గురించిన 'శబ్దాల శాంతి' ఆసక్తికరంగా వుంది.

**(మలుపు(కథాసంపుటి)-రచన: డా. లక్ష్మీ రాఘవ; వెల: రూ.150/-; ప్రతులకు: డా. లక్ష్మీ రాఘవ, 3-99, అప్పగారి స్ట్రీట్, కూరబాలకోట-517 350, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్)**

# విలువైన కథాసంపుటి



'**చిలకలగూడ** రైల్వే బ్రిడ్జ్' కేశిరాజు వెంకట వరదయ్య 18 కథలను ఎంచి ప్రచురింపచేసిన కథాసంపుటి, ముఖచిత్రం అత్యంత ఆకర్షణీయంగా ఆకట్టుకుంటోంది. ప్రేమ, మానవత, ఆత్మీయత మరిచి గడ్డు పరిస్థితులలో మానసిక వికలాంగుడైన తమ్ముడి పట్ల రాతి హృదయంతో వ్యవహరించిన తొలి కథ, మనిషి నైజాన్ని వ్యక్తీకరిస్తుంది. 'ఋణానుబంధం'లో భర్త చేసిన అప్పులు తీర్చడానికి ఆమె పడిన ప్రయాస హృదయాన్ని కదిలిస్తుంది. ఇక, చిలకలగూడ రైల్వే బ్రిడ్జి కథలో, తామెవరో కూడా తెలియనివ్వకుండా పోగొట్టుకున్న సొమ్ము అందచేసిన తీరు అరుదుగా కథ నడిపిస్తుంది. కథల ఇతివృత్తాలలో ఆశావహ దృక్పథం, మానవతా విలువలు రచయిత, ప్రతిభావంతంగా ప్రదర్శింపచేసారు. అన్యథా శరణం నాస్తిలో సరోగసీ, నేటి సావిత్రి కథలో భర్తను కాపాడుకొన్న వైనం, ప్రతీ కథలోను వేదనాయుత సమస్యలను పరిష్కరించే మంచి హృదయం వున్న మనుషులుంటారు. సమాజాన్ని, కుటుంబాలలో నిస్సహాయులు ఎదుర్కొనే వేదనను, నిర్భాగ్య జీవుల జీవన సంక్షోభాన్ని కేశిరాజు వెంకట వరదయ్య కథలుగా తీర్చిదిద్దారు. మా తెలుగుతల్లికి మల్లెపూదండ అంటూ తెలుగు కథామతల్లి గళసీమను అలంకరించాలనే సంకల్పంతో రచించిన ఈ కథాసంపుటి కృతకృత్యత సాధించింది.

**(చిలకలగూడ రైల్వే బ్రిడ్జ్(కథాసంపుటి); రచన: కేశిరాజు వెంకట వరదయ్య; వెల: రూ. 200/-లు; ప్రతులకు: కె.వి.వరదయ్య, ఫ్లాట్ 713డి, ఎస్ఎమ్ఆర్ వినయ్ సింఫనీ అపార్ట్‌మెంట్, బ్రహ్మకుమారి శాంతి సరోవర్ ఎదుట, గచ్చిబౌలి, హైదరాబాద్-500 032)**

# ఆణిముత్యాల అద్భుత కథా సౌందర్యం




'వసివాడని మల్లెమొగ్గల్లా, ఆణిముత్యాలు సంపుటిలోని కథలు సౌగంధిక మాధుర్యం అందిస్తున్నాయి. 'గింత పెద్దింటికి ఒక్కటే' ఒంటిరెక్క తలుపు', 'ఎంత తియ్యగున్నవ్ బావా మన బాయినీల్లు' అంటూ ఆర్ద్రంగా హృదయాల్ని స్పృశిస్తున్నాయి. ఈ సంపుటిలో రచయిత్రి లలితావర్మ చిత్రించిన కథలలోని పాత్రలు మాండలీక తెలుగుపల్లె తల్లి పలుకులను వినిపిస్తాయి. 'అస్తిత్వం', తొలి కథ కళాకారుడి హృదయాన్ని, అంతఃసంఘర్షణలను రచయిత్రి ప్రశంసనీయంగా ఆవిష్కరించారు. విషాద వార్తకు మనసు కదిలి వినిపించిన కథలు, కళ్లు చెమ్మగిల్లే అనుభవాలు, బంధాలు ఈ సంపుటిలో చోటు చేసుకున్నాయి. అద్దం కథలో, ఉత్తమ గుణం, వ్యక్తిత్వం నిజమైన అందాన్నిస్తాయని, స్వాతి పాత్రను సృష్టించిన తీరుతెన్నులు రచయిత్రి రచనా కౌశల్యాన్ని వ్యక్తం చేస్తున్నాయి. అద్దం చెప్తేకాని స్వాతి రూపురేఖలు చదువరులకు తెలియకపోవటంతో కథ రక్తి కట్టింది. 'డిగ్నిటీ ఆఫ్ లేబర్', పనిలో విజయం సాధించే సందేశాన్ని అందించిన ప్రేరణ, ఈ సంపుటిలోని కథలన్నీ అనుకూల, ప్రతికూల భావాల మనస్తత్వ చిత్రణలతో అద్భుతంగా రచయిత్రి కథా కౌశల్య ప్రతిభను వ్యక్తం చేస్తున్నాయి.

**(ఆణిముత్యాలు-రచన: లలితావర్మ; వెల: రూ. 200/-; ప్రతులకు: లలితావర్మ, ఫ్లాట్ 510, ఎఫ్ బ్లాక్, బీమా ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, సుచిత్రా సర్కిల్ దగ్గర, సికిందరాబాద్)**

– జయసూర్య

# 22 మార్చి, 2026 నుండి 28 మార్చి, 2026 వరకు



## వారఫలం

**శ్రీమతి ములుగు శివజ్యోతి, ప్రముఖ జ్యోతిష్యురాలు**
నారాయణ నాయక్ కాంప్లెక్స్, 2వ అంతస్తు,
గాంధీ జ్ఞానమందిర్ వెనుక, కోఠి, హైదరాబాద్-1
ఫోన్ : 98494 53449, 9440927795



### మేషం

ఈ వారం సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ప్రతిపనిలోనూ విజయం సాధిస్తారు. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. సోదరులు, మిత్రుల నుండి శుభవార్తలు అందు కుంటారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించడం చెప్పదగినది.



### వృషభం

ఈ వారం ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులు సకాలంలో పూర్తి చేయగలుగు తారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కుటుంబంలో నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వ హిస్తారు. శ్రమకు తగిన ఫలితం పొందుతారు. దూరపు బంధువులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఇతరుల విషయాలలో జోక్యంవద్దు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.



### మిథునం

ఈ వారం సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. ఋణాలు తీరతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తి లాభాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం.



### కర్కాటకం

ఈ వారం నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రత్యర్థులు మీ పై వేసే ఎత్తులను చిత్తు చేయగలుగు తారు. విలువైన వస్తువులను, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. ఉన్నత ఉద్యోగ, విద్యావకాశాలు దక్కుతాయి. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.



### సింహం

ఈ వారం ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. నూతన వస్తు లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు. వ్యాపారాలు విస్తరిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.



### కన్య

ఈ వారం సంతాన విషయాలపైన ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తారు. కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు. మీ ముందు ఒకమాట, మీ వెనుక ఒక మాట చెబుతూ వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా మెలగవలసి వస్తుంది. ఋణ యత్నాలు ఫలిస్తాయి. తాత్కాలికంగా చేసేనూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. మిత్రవర్గంలోని ఒకరితో విభేదం ఏర్పడుతుంది. ధనానికన్నా ఆత్మగౌరవానికి ప్రాముఖ్యతనిస్తారు.



### తుల

ఈ వారం అనుకున్న పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. నిత్యం శక్తికంకణం ధరించడం అన్ని విధాలా మంచిది. కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది. కొన్ని మొండి బాకీలు వసూలవుతాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగులకు కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.




### వృశ్చికం

ఈ వారం అనేక అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. అభివృద్ధి పథంలో ముందంజ వేస్తారు. నిరుద్యోగులకు శుభకాలం. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. వాహనయోగం పొందుతారు. కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేసే టప్పుడు, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించడం చెప్పదగిన సూచన. కొత్త ప్రణాళికలను అవలంబిస్తారు. నిష్కల్మషమైన మనస్తత్వం మీ పాలిట శ్రీరామ రక్షగా నిలుస్తుంది. నిత్యం నాగసింధూరం ధరించండి.



### ధనస్సు

ఈ వారం భూ వివాదాలు కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఋణ వత్తిడులు తొలగి మానసిక ప్రశాంతత లభిస్తుంది. సన్నిహితులు, సోదరులలో విభేదాలు పరిష్కారమవుతాయి. దూరపు బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహనాల విషయంలో కొంత మెల కువ అవసరం. జీవిత భాగస్వామి సలహాలతో కొన్ని పనులు పూర్తి చేస్తారు. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో ధూపం వేయండి..



### మకరం

ఈ వారం పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు. సరికొత్త వ్యాపారాల ప్రారంభానికి శ్రీకారం చుడతారు. ఎవరిమీద ఆధారపడరు. మీ పనిని మీరే స్వయంగా చేసుకుంటారు. విదేశీయాన యత్నాలు విదేశాలలోని మీవారి యోగదాయకమైన స్థితి బాగుంటుంది. పరపతి కలిగిన వారితోటి పరిచయాలు మేలుచేకూరుస్తాయి. లలితకళలలో ప్రావీణ్యతను పొందటానికి శిక్షణా తరగతులలో చేరతారు. మంచి మధ్యవర్తిగా వ్యవహరించి ఇరువర్గాల మధ్యన సంఖ్యతను సమకూరుస్తారు.



### కుంభం

ఈ వారం ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సోదరులు, మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారు. దీర్ఘ కాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. అనవసర విషయాలలో జోక్యం వద్దు. సంతాన విద్యావిషయంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయాల్లో సాహసవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. నిత్యం అష్టమూలికా తైలంతో లక్ష్మీ తామర వత్తులు కలిపి దీపారాధన చేయండి.





### మీనం

ఈ వారం ఆర్థిక వ్యవహారములు అనుకూలంగా వుంటాయి. కొన్ని జ్ఞాపకములు మనోవ్యథకు దారి తీస్తాయి. అవకాశము ఉండీ సమాచారము అందని లోపము వలన ఆత్మీయులకు సాయపడలేనందుకు విచారించే స్థితి రావచ్చును. సహోదర వర్గముతో ఏకత్వమును సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. ఉద్యోగులకు బదిలీల సూచన. మహాలక్ష్మీ అమ్మవారికి ప్రతి నిత్యం లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి.

# ఈ వారం కార్టూన్స్


ఆ రెండు దేశాలను సర్వ నాశనం చేసి యుద్ధం అనేదే లేకుండా చేసాం.. మనకు 'శాంతి' ముఖ్యం..!!


బాస్ కొన్న షేర్లన్నీ 'ఢమాల్' అని అలా నవ్వుకుంటూ చెప్పకు..!!
BOSS


అదీ!! ఆ రెస్టారెంట్ లో బిర్యానీ తిన్నావు కాబట్టే నీకు సంతానం కలుగలేదు..ఈ సారి ఈ రెస్టారెంట్లో తిను.. కవలలు గ్యారెంటీ!!







గ్రీకులో వున్న ఓయా పట్టణంలోని ఇళ్ల సముదాయం ఇది. ఓ చిన్న కొండ మీద అందంగా చెక్కినట్లుగా కనిపించే ఈ ఇళ్లు స్థానిక సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.